టాలెంట్‌టెస్ట్ విజేతలకు మెమోంటోలు అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

భజరంగ్ యూత్ అసోసియేషన్ వార్షికోత్సవం సందర్భంగా మండలకేంద్రంలో ఇటీవల నియోజకవర్గ స్థాయిలో గత వారం ఎస్ఆర్ కాలేజీలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్, చెస్, క్యారమ్ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మెమోంటోలు,బహుమతుల ప్రదానోత్సవం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య చేతుల మీదుగా అందజేశారు.టాలెంట్ టెస్ట్‌లో 1 ప్రైస్ విద్యాసాగర్, 2 ప్రైస్ ప్రవీణ్, చెస్‌లో, క్యారమ్‌లో ప్రథమ బహుమతి మృదుల్,ద్వితీయబహుమతి శశికాంత్,చెస్‌లో ప్రథమ బహుమతి శ్రీవిద్,ద్వితీయ బహుమతి నవదీప్ బహుమతులు గెలుపొందారు.ఈ కార్యక్రమంలో ఎంఏ ఎజాజ్ , ఎస్. శివ, ఎ. శివ, సందీప్ , వంశీ, సందీప్ ,శరత్ తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

సోమవారం 27 ఫిబ్రవరి 2023

అబాకస్ పోటీల్లో ప్రశాంతి విద్యార్థినికి ద్వితీయ బహుమతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



జనగాం జిల్లాలో జరిగిన జిల్లా స్థాయి అబాకస్ పోటీలో యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రానికి చెందిన శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ హైస్కూల్‌కు చెందిన 5వ తరగతి విద్యార్థి నల్లమాసు సిరిచందన ద్వితీయబహుమతి, నంగునూరి రిత్విక్ తృతీయ బహుమతులు గెలుపొందినట్లు ప్రధాన ఉపాధ్యాయులు తోటకూర యాదయ్య యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబాకస్ పోటీలలో రెండవ, మూడవ బహుమతులు పొందడం పట్ల ఆనంద వ్యక్తం చేశారు.

గిరిజన మహాసభలను జయప్రదం చేయాలి



- **జనరల్ బాడీ సమావేశంలో జూలకంటి**

నవతెలంగాణ-మిర్యాలగూడ

మార్చి ఒకటి, రెండు, మూడు తేదీలలో మిర్యాలగూడలో జరిగే తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభలను జయప్రదం చేయాలని మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో మిర్యాలగూడ పట్టణ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి ఒకటో తేదీన బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు హనుమాన్‌పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి ఎన్ఎస్పీ క్యాంపు వరకు భారీ ప్రదర్శన నిర్వహిస్తున్నట్టు చెప్పారు. మధ్యాహ్నం రెండు గంటలకు ఎన్ఎస్పీ గ్రౌండ్‌లో బహిరంగ సభ జరుగుతుందని, దీనికి మాజీ ఎంపీ ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకురాలు బృందాకారత్, మాజీ ఎంపీ, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ ఎంపీ, ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ మీడియం బాబురావు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎం. ధర్మానాయక్, ఆర్.శ్రీరామ్‌నాయక్‌తో పాటు జిల్లా నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. మార్చి 2, 3 తేదీలలో ప్రతినిధుల మహాసభ ఏఆర్‌సీ ఫంక్షన్ హాల్‌లో జరుగుతుందని, దీనికి రాష్ట్ర నలు మూలాల నుండి సుమారు 1000 మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. రెండవ తేదీన సాయంత్రం సెమినార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బహిరంగ సభకు గిరిజనులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, భవాండ్ల పాండు, సీనియర్ నాయకురాలు గాదె పద్మ, కేవీపీఎస్ నాయకులు పరశురాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, నాగమణి, సత్యనారాయణరావు, చెనగని యాదగిరి, ఊర్మిల తదితరులు పాల్గొన్నారు.

బస్సుజాతాలను జయప్రదం చేయండి

- **సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు**

నవతెలంగాణ-చిట్యాలటౌన్



బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా మూడు బస్సు జాతాలతో ప్రజలను చైతన్య పరుస్తామని, ఈ జాతాలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. చిట్యాల పట్టణ కేంద్రంలోని మేకల లింగయ్య స్మారక భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్చి 15 నుండి 30 వరకు రాష్ట్రంలో బస్సు జాతాలు మూడు ప్రాంతాల నుండి ప్రారంభించి 30న హైదరాబాదులో ముగింపు సభ నిర్వహిస్తామని తెలిపారు. మార్చి 17న తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆధ్వర్యంలో హనుమకొండ నుండి నిర్వహించే బస్సు జాతాను సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రారంభిస్తారన్నారు. మార్చి 23 న రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య ఆధ్వర్యంలో ఆదిలాబాద్ నుంచి ప్రారంభమయ్యే బస్సు జాతాను పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ. రాఘవులు ప్రారంభిస్తారని, మార్చి 24న రాష్ట్ర నాయకులు జాన్ వెస్లీ ఆధ్వర్యంలో నాగార్జున సాగర్ నుంచి ప్రారంభమయ్యే బస్సు యాత్రను పొలిట్ బ్యూరో సభ్యులు విజయ రాఘవన్ ప్రారంభిస్తారని, మార్చి 30న జరిగే ముగింపు సభకు పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు ప్రకాష్ కారత్ హాజరవుతారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, మతోన్మాద విధానాలను ప్రజలకు వివరించేందుకు సీపీఐ(ఎం) చేపట్టిన ప్రజా చైతన్య యాత్రను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రెండవసారి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఆర్ఎస్ఎస్ ఎజెండాను అవలంబిస్తూ దేశ ప్రజలకు తీవ్ర నష్టం జరిగే విధానాలను అవలంబిస్తున్నారన్నారు. రాజ్యాంగం మౌలిక సూత్రాలైన లౌకిక విధానం, లౌకిక సామరస్యం, మతాల మీద దాడులు, మైనార్టీల మీద దాడులు జరుగుతున్నాయన్నారు. నరేంద్రమోడీ, ఆదాని బంధం ప్రమాదాన్ని ప్రజలకు వివరిస్తామని చెప్పారు. పార్లమెంట్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ మోడీ, అదాని ఇద్దరు వేరువేరు అని చెప్పున్నాడు కానీ నరేంద్ర మోడీ, ఆదాని ఒకటే అని సీపీఐ(ఎం) అభిప్రాయపడుతుందని తెలిపారు. మోడీ అండతో ఆదాని ఆసియా ఖండంలోనే కుబేరులలో మొదటి ర్యాంకు సాధించాలన్నారు. ఆదాని పరిశ్రమలలో ఒక్క నెలలో సంపద 11 లక్షల కోట్లు కనుమరుగైందని, 11 లక్షల కోట్లలో 70శాతం భాగం ఎస్బీఐ, ఎల్ఐసీలోని రుణాలు తీసుకున్నారని తెలిపారు. దేశంలోనే కీలకమైన ఆర్థిక సంస్థలు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎల్ఐసీ, విద్యుత్, రవాణా, ఆహార, మైనింగ్ ఓడరేవులు, ప్రచార రంగం వంటి రంగాలన్నీ ఆదాని చేతుల్లో ఉన్నాయని చెప్పారు. వికీ లీక్స్‌లో వచ్చిన వ్యాసాలను తనకు అనుకూలంగా మార్చుకొని దేశంలో ఆర్థిక మాంద్యానికి కారణమైందన్నారు. నీరవ్ మోడీ, విజయ మాల్యా లాంటి వాళ్ళ వేల కోట్లు లండన్‌లో పెట్టారన్నారు. ప్రభుత్వం వీళ్ళందర్నీ కాపాడడానికి ప్రజలపై పన్నులను వేస్తూ, ఉద్యోగులను తొలగిస్తూ, ఆహార రంగానికి సబ్సిడీ ఎత్తివేస్తూ, విద్య, ఉపాధి హామీ, ఆరోగ్య రంగానికి కోతలు విధిస్తూ పేద, మధ్య తరగతి వర్గాల వారిని ఇబ్బందులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ఉద్యమాలకు భయపడిన నరేంద్ర మోడీ తనకు వ్యతిరేకంగా ఉన్న వాళ్లను, ప్రతిపక్ష పార్టీలను, ప్రాంతీయ పార్టీల నాయకుల ఇండ్లపై ఐటీ, ఈడీ దాడుల పేరుతో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. 2024లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్టా నగేష్, అవిశెట్టి శంకరయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాసులు, డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లం మహేష్, శీల రాజయ్య, డీవైఎఫ్ఐ చిట్యాల మండల అధ్యక్షులు పంది నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థి నవీన్‌ను హత్య చేసిన నిందితున్ని శిక్షించాలి

- **కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి**

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రేమ వ్యవహారంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ గిరిజన విద్యార్థి నవీన్‌ను అతికిరాతకంగా హత్య చేసిన నిందితుడైన హరిహర కృష్ణను కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక కెవిపియస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇంటర్ చదువుతున్నప్పటి నుండి స్నేహంగా ఉంటూ ప్రేమ వ్యవహారంలో నవీన్ ను అతి కిరాతకంగా హరిహర కృష్ణ హత్య చేయడం దుర్మార్గమన్నారు.పక్కా ప్లాన్ ప్రకారం నవీన్‌ను గెట్ టు గెదర్ పార్టీ అంటూ హైదరాబాద్ పిలిపించుకొని పైశాచిక ఆనందం పొందుతూ కిరాతకంగా హత్య చేసి స్నేహాన్ని అపహాస్యం చేసే విధంగా వ్యవహరించాడని విమర్శించారు.రాష్ట్రంలో దళిత, గిరిజన విద్యార్థులపై ఏదో ఒక పేరుతో దాడులు దౌర్జన్యాలు ,హత్యలు జరుగుతున్న ప్రభుత్వం అరికట్టడంలో విఫలమైందన్నారు.ఇటీవల వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో ప్రీతి అనే గిరిజన మెడికల్ విద్యార్థిపై అదే కళాశాలకు చెందిన సైఫ్ అనే నిందితుడు వేధింపులకు పాల్పడటంతో ప్రీతి ఆత్మహత్యాయత్నం చేసుకొని చావు బతుకుల మధ్య నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు.నవీన్ హత్య కేసుపై ఫాస్ట్‌ట్రాక్ ఏర్పాటు చేసి మూడు నెలల్లోనే నిందితుడికి కఠిన శిక్ష విధించే విధంగా ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టాలని కోరారు. నవీన్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు**

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్



పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులో గల సీఐటీయూ కార్యాలయాని అక్రమంగా రిజిస్ట్రేషన్‌ను వెంటనే రద్దుచేసి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు కోరారు. ఆదివారం సీఐటీయూ కార్యాలయాన్ని పరిశీలించి విలేకర్లతో మాట్లాడారు. సీఐటీయూ కార్మిక విభాగానికి కార్యాలయ నిర్మాణం కోసం 1990 లో అప్పటి ఎమ్మార్వో నాటి ఉమ్మడి నల్లగొండ జిల్లా సీఐటీయూ ప్రధాన కార్యదర్శి పెన్న అనంతరామశర్మ దరఖాస్తు చేశారని తెలిపారు. దీంతో మిర్యాలగూడెం రోడ్డులో సర్వేనెంబర్ 138లో 10 గుంటల ప్రభుత్వ భూమిని కార్యాలయ నిర్మాణానికి కేటాయించారని తెలిపారు. ఈ స్థలంలో 1000 గజాలలో కార్యాలయ నిర్మాణానికి గాను అప్పటి గ్రామ పంచాయతీ కార్యాలయంలో అనుమతిగాను దరఖాస్తు చేశామన్నారు. ఈ స్థలంలో రేకుల షెడ్డుతో గది నిర్మాణం చేపట్టామన్నారు. అయితే సీఐటీయూ విభాగం నాయకునిగా 15 సంవత్సరాలపైగా కొనసాగి ఇటీవల పార్టీ నుండి సస్పెండ్ అయిన రోషపతి సదరు కార్యాలయాన్ని కాజేసేందుకు కుట్ర చేశారని విమర్శించారు.మూడు రోజుల కింద మున్సిపల్ ఆఫీసులో పనిచేస్తున్న కొందరు కిందిస్థాయి అధికారులను అడ్డుపెట్టుకొని నకిలీ పత్రాలు సృష్టించి కార్యాలయంలో తన బామ్మర్ది పేరుమీద అసైన్మెంట్ చేయించి వెంటనే ఆయన బావమరిది పేరు మీద నుండి ఆయన భార్య పేరుమీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని తెలిపారు. ఈ అక్రమ వ్యవహారం వెలుగు చూడడంతో మున్సిపాలిటీ కమిషనర్ అతనిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదైనట్టు తెలిపారు. అక్రమ రిజిస్ట్రేషన్‌ను వెంటనే రద్దు చేయాలని, లేనిపక్షంలో కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు టీ.యోనా, జక్కుల వెంకటేశ్వర్లు, రేపాకుల మురళి, ములకలపల్లి సీతయ్య, సీనియర్ నాయకులు పాశం వెంకటనారాయణ, గంగవరపు ముసలప్ప, పిట్టల నాగేశ్వరరావు, శీలం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ మున్సిఫ్ కోర్టును సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తులు

- **పోలీసుల గౌరవ వందనం సమర్పణ**

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ మున్సిఫ్ కోర్టును ఆదివారం రాష్ట్ర న్యాయాధికార సేవా సంస్థ చైర్మెన్, హైకోర్టు జడ్జి పీ. నవీన్‌రావు, హైకోర్టు జడ్జి, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి కే. లక్ష్మణ్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులకు దేవరకొండ మున్సిఫ్ కోర్టు ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి రవీందర్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి అజయ్, బార్ అసోసియేషన్ న్యాయవాదులు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. దేవరకొండ పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం కోర్టు హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్. రమాశంకర్ కోర్టులో ఉన్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తులు మాట్లాడుతూ కోర్టు పరిధిలో ఉన్న పెండింగ్ కేసులు త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రెండు కోర్టు భవనాల నిర్మాణం కోసం రూ. 62 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. అనంతరం కోర్టు హాల్‌ను, రికార్డులను, బార్ అసోసియేషన్ గదులను, పరిశీలించారు. వారి వెంట నల్లగొండ జిల్లా న్యాయమూర్తి బీఎస్.జగ్జీవన్ కుమార్, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, ఎస్పీ అపూర్వరావు, జిల్లా న్యాయమూర్తులు, దేవరకొండ డీఎస్పీ నాగేశ్వరరావు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఈదుల వాగు ఆక్రమణను అరికట్టాలి

ఆలేరుటౌన్: మండలకేంద్రంలోని సర్వే నెంబర్ 1049 సర్వేలో, రెడ్డిగూడెం వెనక ఈదులవాగు వద్ద కొందరు వ్యక్తులు వాగును కబ్జా చేస్తున్నారని, కబ్జాను అరికట్టాలని బీఆర్ఎస్ నాయకులు వస్పరి రవికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈదులవాగు కబ్జా చేయడంతో పాటు ప్రహరీ సైతం నిర్మించారన్నారు. కబ్జాపై విచారణ జరిపి ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో శనివారం జరిగిన ప్రజాదర్బార్‌లో వినతిపత్రం అందజేసినట్టు పేర్కొన్నారు.వాగును కబ్జా చేసి గోడ నిర్మాణం చేయడం వల్ల స్థానికంగా ఉన్న రెడ్డిగూడెంలోని ఇండ్లలోకి వరద నీరొచ్చి చేరుతుందన్నారు. రైతుల పొలాల్లోకి వరద నీరు పోయి పంట నష్టం వాటిలో ప్రమాదం పొంచి ఉందన్నారు.వెంటనే రెవెన్యూ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.



రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- **రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు మాధవరెడ్డి**

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

పేద రెడ్ల అభివృద్ధి కోసం ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు బుట్టంగారి మాధవరెడ్డి, కొట్టం మధుసూదన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో మండలంలోని నెమ్మికల్ ఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో రెడ్డి ఆత్మీయ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు రూ.5 వేల కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్‌ను సంపూర్ణంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రెడ్డి విద్యార్థులు విదేశాలలో చదువుకోవడానికి 20 రూ.లక్షల విదేశీ విద్యాపథకం ప్రవేశపెట్టాలని, దళిత బంధు లాగానే వారికి ప్రత్యేక పథకం అమలు చేయాలని, ఎస్సీ,బీసీ గురుకుల లాగానే గురుకులాలను కూడా ఏర్పాటు చేయాలని కోరారు. రైతులకు అన్నింటిలో సబ్సిడీ ఇస్తున్న లాగానే రెడ్డి రైతులకు కూడా సబ్సిడీ ఇవ్వాలని కోరారు.వచ్చే ఎన్నికలలో అసెంబ్లీ సీట్లలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.రెడ్లు రాజకీయంగా ఎదగటాన్ని అడ్డుకుంటున్నారని దీనిని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్డి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు ఎడ్ల ఉప్పల్ రెడ్డి, కార్యదర్శి నల్లు రామచంద్రారెడ్డి, చురుకంటి నర్సిరెడ్డి, మారం వెంకటరెడ్డి, పోరెడ్డి శంతన్ రెడ్డి, మద్ది సుధాకర్‌రెడ్డి, ఎడవల్లి రంగారెడ్డి, గార్లపాటి లింగారెడ్డి,దేవరపల్లి జయశేఖర్‌రెడ్డి, సరసానిసురేందర్‌రెడ్డి, దేవుడు నర్సింహారెడ్డి, సప్పిడి సైదిరెడ్డి,యానాల ప్రతాపరెడ్డి, కొల్లు వెంకటరెడ్డి, యాస ముత్తారెడ్డి, మారం వెంకటరెడ్డి, కుంచాల శ్రీనివాస్‌రెడ్డి,మెండు శ్రీకాంత్‌రెడ్డి, గుంటకండ్ల ముకుందరెడ్డి,కాందాడి రాజేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని పద్మశాలి సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం అపోలో ఆస్పటల్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆ సంఘం బింగి భిక్షపతి అధ్యక్షులు ఆధ్వర్యంలో గుండెకు సంబంధిత ఉదర, జీర్ణకోశ చక్కర వారి సమస్యలు మోకాళ్ళ నొప్పులతో



బాధపడేవారు మూలశంక మొలలు,వెరికోస్ సమస్యలతో బాధపడేవారు ఈ శిబిరంలో డాక్టర్లతో పరీక్షలు చేయించారు.అర్బన్ కాలనీలో చాలా బీద కుటుంబం పద్మశాలీలు ఉండడంతో వారు పెద్ద హాస్పిటల్లో చెక్ చేసుకోలేని పరిస్థితుల్లో ఉండటంతో అపోలో ఆస్పత్రిని సంప్రదించి అక్కడి డాక్టర్లతో మాట్లాడి శిబిరం ఏర్పాటు చేయించారు.ఈ కార్యక్రమంలో అర్బన్ కాలనీకి చెందిన అమృతం ఆంజనేయులు, భువనగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్టిపోలు శ్రీధర్, ఉపాధ్యక్షులు అల్లే బాల్ లింగం,అర్బన్ కాలనీ గౌరవాధ్యక్షులు బడుగు నర్సింహ, కోశాధికారి బింగి రాములు,బడుగు శంకర్, ప్రధాన కార్యదర్శి అర్బన్ కాలనీ చెందిన ఉమేశ్, రచ్చ శ్రీరాములు తదితరులు పాల్గొని డాక్టర్స్ స్పెషలిస్ట్ గుండెకు సంబంధించి డాక్టర్ జగదీశ్వర్‌రెడ్డి, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ విద్యాసాహు సుమారుగా 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.

ఆటోమేటిక్ స్టాటర్ల తొలగింపు విధానాన్ని ఆపివేయాలి

నవతెలంగాణ-చివ్వెంల



రైతుల వ్యవసాయమోటార్లకు ఆటోమేటిక్ స్టాటర్ల తొలగింపు విధానాన్ని ఆపివేయాలని గ్రామీణ పేదల సంఘం జిల్లా కార్యదర్శి కొనకంచి వీర భద్రయ్య కోరారు.గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలను గ్రామీణ పేదల సంఘం జిల్లా కమిటీ సందర్శించింది.ఇందులో భాగంగా రైతులతో నేరుగా మాట్లాడి రైతు సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయన్నారు. సూర్యాపేట జిల్లాలో మొత్తం ఒక లక్షా 50 వేల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని, రైతులకు ప్రభుత్వం అందిస్తున్న 24 గంటల కరెంటుతో దాదాపుగా జిల్లా వ్యాప్తంగా ఐదు నుండి ఆరు లక్షల ఎకరాలలో పంట సాగు అవుతుందన్నారు.ఈ దశలో విద్యుత్ అధికారులు తీసుకున్న నిర్ణయం చూస్తుంటే రైతులపై ప్రతీకార చర్యగా కనిపిస్తుంది. పొట్ట దశకు వచ్చిన పొలాలు ఎండిపోతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ విధంగా చేస్తే రైతులపై అధిక భారం పడి రైతు ఆత్మహత్యలు పెరుగుతాయని అన్నారు వెంటనే ఆటోమేటిక్ స్టార్టర్లు తొలగింపు చర్య రద్దు చేయాలని గ్రామీణ పేదల సంఘం డిమాండ్ చేస్తుందని ఆటోమేటిక్ స్టార్టర్లు తొలగింపు విధానాన్ని ఆపకపోతే గ్రామీణ పేదల సంఘం తరపున జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కోడిబండ్లయ్య,సభ్యులు,కార్యకర్తలు అనంతుల ఎల్లయ్య,శిగ రవి, అబ్బాస్, బచ్చలకూరిరాణి, యర్రసుమన్, కోడి వెంకన్న, ధరావతు శ్రీను, ధరావత్ బీముడు,భుజంగం, తదితరులు, కార్యకర్తలు.పాల్గొన్నారు.

కూచిపూడి గ్రామ వాసికి కరాటేలో బ్లాక్ బెల్ట్

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని కూచిపూడి గ్రామానికి చెందిన సర్పంచ్ శెట్టి సురేష్‌నాయుడు పెద్ద కుమారుడు శెట్టి మణికంఠకు ఆదివారం నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ 2023 వరంగల్‌లో పార్టిసిపేట్ చేయగా ప్రముఖ సినీ నటుడు, కరాటే జాతీయ అకాడమీ చైర్మెన్ సుమన్ చేతుల మీదుగా కరాటే బ్లాక్ బెల్ట్, సర్టిఫికేట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కరాటే ట్రైనర్ క్రాంతి, బాలుడి తండ్రి సర్పంచ్ శెట్టి సురేష్ నాయుడు, ఆకుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తండ్రి, కూతురుకు జాతీయ అవార్డులు

నవతెలంగాణ-గరిడేపల్లి

జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ ప్రతిష్టాత్మకరంగా నిర్వహించిన స్వామి వివేకానంద లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు 2023 గాను విశిష్ట సమాజ సేవలందించిన పలువురికి అవార్డులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మండలంలోని కల్మల్ చెరువు గ్రామానికి చెందిన పగడాల శ్రీనివాస్ ఆయన కుమార్తె పగడాల ప్రణవిల సమాజ సేవలకు గుర్తుగా స్వామి వివేకానంద లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డును ఆదివారం జీసీఎస్ వల్లపురి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని రవీంద్ర భారతిలో మాజీ కేంద్రమంత్రి, తెలంగాణ స్టేట్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ ఎస్.వేణుగోపాలచారి, దైవాజ్ఞశర్మ చేతుల మీదుగా ప్రతిష్టాత్మకరమైన స్వామి వివేకానంద అవార్డును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పలు స్వచ్ఛంద సేవా సంస్థల అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ అవార్డు రావడం పట్ల కల్మల్ చెరువులలో పలువురు సంతోషం వ్యక్తం చేసి, అభినందనలు తెలియజేశారు.





28న గ్రామపంచాయతీ ముగింపు సభ

నవతెలంగాణ-సూర్యాపేట



ఈ నెల 28న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద జరిగే గ్రామ పంచాయితీ ముగింపు సభను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఫిబ్రవరి 12 నుండి 28 వరకు జనగామ జిల్లా పాలకుర్తి నుండి సీఐటీయూ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పాలడుగు భాస్కర్ నేతృత్వంలో సుమారు 300 కిలోమీటర్లు పైగా పాదయాత్ర చేస్తూ ఈ నెల 28 న హైదరాబాదుకు చేరుకున్న అనంతరం ఇందిరాపార్క్ వద్ద గ్రామపంచాయతీ కార్మికులతో ధర్నా జరుగనున్నదని తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులు పేద కుటుంబాలైనా ఎస్సీ, బీసీ ,మైనార్టీ సామాజిక తరగతులు చెందిన నిరుపేదలన్నారు.వారు ఏండ్ల తరబడి తక్కువ జీతంతో అత్యంత ఎక్కువగా పనిచేసే శ్రమజీవులని ఆయన పేర్కొన్నారు. 2018లో సిఐటియు ఆధ్వర్యంలో పోరాటం చేసిన ఫలితంగా రూ.8500 వేతనం తెలంగాణ ప్రభుత్వం ఇచ్చి మల్టీపర్పస్ విధానాన్ని జీవో నెంబర్ 51 ద్వారా అమలు చేస్తున్నారని తెలిపారు.ఇందిరాపార్క్ వద్ద జరుగుతున్న ధర్నాకు జిల్లా నుండి వందలాదిమంది గ్రామపంచాయతీ కార్మికులు స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు.

రాజపేట ఎంపీఓకు బీబీనగర్ మండల ఇన్‌చార్జి బాధ్యతలు

నవతెలంగాణ-రాజపేట

రాజపేట ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న దినకర్ బీబీనగర్ ఇన్‌చార్జి ఎంపీవోగా కలెక్టర్ పమేలా సత్పతి ఉత్తర్వులు జారీ చేశారు.సోమవారం నుంచి వెంటనే బాధ్యతలను చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.

ఉచిత,నట్టల నివారణా మందులు పంపిణీ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలం చందుపట్ల గ్రామంలో ఆదివారం శ్రీకల్యాణి గొర్రెల పెంపకందార్ల సహకార సంఘం ఆధ్వర్యంలో గొర్రెలకు,మేకలకు ఉచిత నట్టల నివారణా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ చిన్నంపాండు,ఎంపీటీసీ బొక్క కొండల్‌రెడ్డి హాజరై మాట్లాడారు.సకాలంలో జీవాలకు పశుసంవర్ధక శాఖ వారు ఉచితంగా పంపిణీ చేసే మందులు వాడుతూ వివిధ వ్యాధుల నుండి జీవాలను రక్షించుకొని గొర్రెల కాపర్లు అభివృద్ధి చెందాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం చైర్మెన్ చిన్నం బాలేశ్వర్,వైస్‌చైర్మెన్ మంగ సిద్దులు,కార్యవర్గ సభ్యులు చిన్నం వెంకటేష్,చిన్నం పద్మ రిటైర్డ్ వెటర్నరీ డాక్టర్ మాయవీరస్వామి ,చందుపట్ల పశు ఉపవైద్యాధికారి భూషబోయిన నర్సింహాయాదవ్, గొర్రెల కాపరులు చిన్నభూములు, చిన్నం యాదయ్య, సుబ్బురు బీరప్ప,కంకల భాస్కర్, కంకలఅంజయ్య,జట్ట మహేశ్,చిన్నం మహేష్ పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
సోమవారం 27 ఫిబ్రవరి 2023



నేడు హాలియా మార్కెట్ కమిటీ చైర్మెన్ ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-హాలియా

హాలియా మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా విశ్రాంత మండల విద్యాధికారి బీసీ సంఘం నాయకులు జవ్వాజి వెంకటేశం మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక లక్ష్మీనరసింహ గార్డెన్స్‌లో ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ , శాసనమండలి సభ్యులు కోటిరెడ్డి, అన్ని స్థాయిల నాయకులు కార్యకర్తలు పాల్గొననున్నారు.

కల్యాణలక్ష్మి పేదలకు వరం

నవతెలంగాణ-దేవరకొండ



కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పేదలకు వరమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీఏ.పల్లి మండలానికి చెందిన ఇరవై ఒక్క మందికి రూ. 21 లక్షల కల్యాణ లక్ష్మి చెక్కులను, చీరలను లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ వెలుగు వల్లరెడ్డి, పరమేష్, శేఖర్‌రెడ్డి, చందు, బొడిపల్లి కృష్ణ, స్వామి, సుధాకర్‌రెడ్డి, శ్రీను, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

19 నుండి 30కి...!

- కూలీల ఉపాధి కల్పనలో పడిపోయిన జిల్లాస్థానం
- విఫలమైన అధికారులు
- టార్గెట్ పూర్తికి నెలరోజుల గడువు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లాలో సాగునీటి వసతులు లేమితో వ్యవసాయ పనులు లేకపోతే కూలీలకు ఉపాధి హామీ భరోసా కల్పించేది. కరోనా కాలంలోనూ జనజీవనం పూర్తిగా స్తంభించి కూలీలందరూ పట్టణాలు వదిలి పల్లెకు చేరుకున్నారు. ఆ సమయంలోను వీరికి ఉపాధిహామీ ఆసరాగా నిలిచింది. అలాంటి ఉపాధిహామీ చట్టం జిల్లాలో నీరుగారిపోతుంది. పనులు కనిపించడంలో, కూలీలకు అవగాహన కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలులో నల్లగొండ జిల్లా రాష్ట్రవ్యాప్త ర్యాంకులో చివరి స్థానాలలో నిలిచింది. 2021- 22 ఆర్థిక సంవత్సరంలో 19వ స్థానానికి పడిపోయింది. ఈసారి 2022 - 23లో ఏకంగా 30వ స్థానానికి పడిపోవడం ఆందోళనకరం.



విఫలమైన అధికారులు...

ఎవరైనా తమకున్న స్థానం నుండి ముందుకు రావడానికి ప్రయత్నిస్తారు. లేదా ఉన్న స్థానానైనా నిలబెట్టుకోవడానికి శతవిధాల ప్రయత్నం చేస్తారు. నల్లగొండ జిల్లాలోని డీఆర్డీఓ అధికారుల తీరు ఇందుకు విరుద్ధంగా ఉంది. ఉపాధి హామీ చట్టంపై కూలీలకు అవగాహన కల్పిస్తూ కూలీలు పని దినాల సంఖ్య పెంచడంపై అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. పనులు కల్పించడంలో జిల్లాస్థాయిలో జిల్లా అధికారులు, మండల స్థాయిలో ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవో, ఈసీలు తగు చర్యలు తీసుకోకపోవడమే జిల్లా వెనకబాటుకు కారణంగా పలువురు చర్చించుకుంటున్నారు.

కూలీలు...పని దినాలు

నల్లగొండ జిల్లాలో 3,52,864 జాబ్ కార్డులు ఉండగా 7,59,834 మంది కూలీలు ఉన్నారు. ఏప్రిల్ 1 నుండి మార్చి 31 వరకు ఆర్థిక సంవత్సరంగా పని దినాలను లెక్కిస్తారు. ప్రస్తుతం ఉన్న జాబ్‌కార్డులకు 2021- 22లో ఒక కోటి 63 లక్షల 80 వేల పని దినాలు కల్పించాల్సి ఉండగా 95 లక్షల 88 వేల పని దినాలను కల్పించారు. ఈ ఏడాది 95 లక్షల 79 వేల పని దినాల లక్ష్యంగా ఉంది. కాగా ఇప్పటివరకు 53, 71,540 పని దినాలను మాత్రమే కూలీలకు కల్పించారు. ఇంకా నెల రోజుల గడువులో 42,07460 పని దినాలను కల్పించాల్సి ఉంది. జిల్లాలో అనుముల మండలం ఒక లక్ష 93 వేల పని దినాలకు 91303 పని దినాలు కల్పించి చివరి స్థానంలో ఉండగా మిర్యాలగూడ మండలం 438,000 పని దినాలకు 2,76,430 పని దినాలు కూలీలకు కల్పించి ప్రథమ స్థానంలో నిలిచింది.

ప్రత్యేక కార్యాచరణతోనే...

ప్రస్తుతం ఉపాధి హామీ పనిలో చేపల చెరువులు, సేద్యపు కుంటలు, కాంపౌండ్లు, కాలువల పూడికతీతలు, మొక్కల కోసం గుంతల తీయటం, చెరువుల పూడికతీత పనులకు ప్రాధాన్య ఇస్తున్నారు. కూలీలు, పని దినాల సంఖ్య పెంచడంపై ఇప్పటికే జిల్లా అదనపు కలెక్టర్ ఖుష్బుగుప్తా గత 21వ తేదీన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా, జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డిలు 22వ తేదీన ఎంపీడీవోలు, ఎంపీవో, ఏపీవో, ఈసీలతో సమీక్ష సమావేశం నిర్వహించి కూలీలకు పనులు కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రామాలలో పర్యటించి ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి 9 గంటలలోపు కూలీలతో సమావేశం ఏర్పాటు చేయాలని, పనులకు వచ్చేలా అవగాహన కలిగించాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీలలో 50 మందికి తక్కువగా కాకుండా కూలీలు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 30 మంది కంటే తక్కువ కూలీలు పనిలోకి హాజరయ్యే గ్రామపంచాయతీల పనులు పురోగతి సాధించాలని లేనిపక్షంలో శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కూలీలకు



పనులపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని కొలతల వివరాలు తెలియపరచి 257 రూపాయలు కూలి పొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అయితే జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ఆదేశాలను డీఆర్‌డీఓ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవో, ఏపీవోలు, అమలు చేసి లక్ష్యాన్ని చేరేందుకు చర్యలు తీసుకుంటారా.. లేదంటే 30వ స్థానం నుండి చివరి స్థానానికి జిల్లాను తీసుకెళ్లారా అనేది మరి కొద్ది రోజుల్లోనే తేలనుంది.

ప్రతిరోజు టెలి కాన్ఫరెన్స్



కాళిందని (డీఆర్డీఓ పీడీ)

కూలీలు, పని దినాల సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. జిల్లా కలెక్టర్ ఎంపీడీవో, ఏపీవోలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి పనులపై సమీక్షిస్తున్నారు. అసలు పనులకు హాజరుకాని కూలీలను గుర్తించి పనులకు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. మండల స్థాయి అధికారులు 9 గ్రూపులుగా ఏర్పడి పనులు ప్రారంభం కానీ గ్రామాలను గుర్తించి అవగాహన కలిగిస్తున్నారు. వారు పనులకు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం.

అతిథి రెస్టారెంట్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల పట్టణ కేంద్రంలో బస్టాండ్‌కి ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన అతిథి రెస్టారెంట్‌ను ఆదివారం మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు ప్రారంభించారు. యువత ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రయత్నం చేస్తూనే సొంతకాలపై నిలబడడానికి వ్యాపారాలు చేయడం అభినందనీయమన్నారు. యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో అతిథి రెస్టారెంట్ యాజమాన్యం తొలపునూరి భరత్, నవీన్, చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, నారాబోయిన శ్రీనివాసులు, మల్లం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం



చండూర్

నవతెలంగాణ-చండూర్

మిర్యాలగూడలో మార్చి 1 నుండి 3 వరకు నిర్వహిస్తున్న తెలంగాణ గిరిజన సంఘం మూడవ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు.



పెద్దఅడిశర్లపల్లి

ఆదివారం గుట్టుప్పల్ మండల కేంద్రంలో బొట్టు శివకుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభకు గిరిజనలు లక్షలాదిగా తరలిరావాలన్నారు. గిరిజనుల హక్కుల కోసం, గిరిజన ప్రయోజన హక్కుల పోరాటం స్ఫూర్తి కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం, బొట్టు శివకుమార్, కక్కునూరు నాగేష్, ఓర్సు సబిత, అచ్చిన శ్రీనివాసులు, దొట్టి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : మార్చి ఒకటో తేదీన మిర్యాలగూడ రవీంద్ర భారతి గ్రౌండ్‌లో జరిగే గిరిజనుల బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల కోరారు. ఆదివారం స్థానిక నర్ర రాఘవరెడ్డి భవనంలో ఆ పార్టీ పట్టణ కమిటీ సమావేశం చెన్నబోయిన నాగమణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చి ఒకటి నుండి మూడవ తేదీ వరకు గిరిజన సంగం రాష్ట్ర మూడవ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నకిరేకల్ పట్టణంలో కృష్ణా జిల్లాలో స్థానికులకు సరఫరా చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో కోతులు, పందుల బెడద విపరీతంగా ఉందని వాటిని నివారించే దిశగా చర్యలు



నకిరేకల్

తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాచకొండ వెంకన్నగౌడ్, పట్టణ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు, నాయకులు ఒంటెపాక కృష్ణ, పన్నాల శశికళ తదితరులు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : వచ్చే నెల 1,2,3 తేదిల్లో మిర్యాల గూడెంలో జరిగే తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో మహాసభలకు సంబందించిన పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు పెరిక విజయ్‌కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాగిపణి సత్యనారాయణ, ధర్మాపురం దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : మిర్యాలగూడలో జరిగే గిరిజన మహాసభను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఉడుగుంట్ల రాములు అన్నారు. ఆదివారం చింతపల్లి మండలంలోని కురుమేడులో గిరిజన మహాసభ వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు ఇచ్చే మాట నిలబెట్టుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో పొలాగోని లక్ష్మయ్య, పుల్లెంల వెంకటయ్య, గండేటి నరసింహ, ఏకరి వెంకటయ్య, భీమ్లా నాయక్, రూప్ల నాయక్, చందు నాయక్ తదితరులున్నారు.

దేశమంతటా ఎస్ఎఫ్ఐదే విజయబావుటా

- మాజీ జిల్లా అధ్యక్షులు సీహెచ్. లక్ష్మీనారాయణ



నల్లగొండ

నవతెలంగాణ-నల్లగొండ

విశాలా భారతదేశమంతటా ఎస్ఎఫ్ఐదే విజయబావుటని ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు సీహెచ్.లక్ష్మీనారాయణ అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల ఎలక్షన్లలో అన్ని ప్యానల్లో ఎస్ఎఫ్ఐ కూటమి విజయం సాధించడం పట్ల ఆదివారం నల్లగొండ పట్టణంలో మిఠాయి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీలో లౌకికవాద కూటమి ఎస్ఎఫ్ఐ అన్ని ప్యానల్లో గెలుపొందడం చాలా మంచి పరిణామం అన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం విద్యారంగంలోకి కాషాయికరణ



మునుగోడు

మతోన్మాద భావజాలాన్ని జొప్పించడం కోసం విశ్వ ప్రయత్నం చేస్తున్నా ఎస్ఎఫ్ఐ కూటమి ఈ కుట్రను తిప్పి కొట్టి విశ్వవిద్యాలయంలో మతోన్మాదానికి తావు లేదని నిరూపించారు. అందరు కలిసి మెలసి వుండే యూనివర్సిటీలను ఏబీవీపీ మతఘర్షణ కేంద్రాలుగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో ఏబీవీపీ ఓడిపోతుందనే అక్కసుతో హెచ్‌సీయూ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ నాయకులపై ప్రత్యక్ష దాడులకు దిగిందన్నారు. ఏబీవీపీ తాటాకు చప్పుళ్ళకు ఎస్ఎఫ్ఐ వెనుకడుగు వేయదని సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి లోకం ఓటమితో ఏబీవీపీకి గుణపాఠం చెప్పారని తెలిపారు. ఈ సెంట్రల్



మిర్యాలగూడ

యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ గెలుపు స్ఫూర్తితో బీజేపీ తీసుకువస్తున్న నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్మిస్తామని హెచ్చరించారు. సెంట్రల్ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ విజయఢంకా మోగించడం కోసం సహకరించిన విద్యార్థిలోకానికి నల్లగొండ జిల్లా కమిటీ పక్షాన విప్లవాబివందనాలు తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కార్యదర్శి సయ్యద్ హాషీం, నాయకులు పుచ్చకాయల నర్సిరెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, బిట్టు, రేణుక, అశోక్, యువరాజ్, కళ్యాణ్ , సంపత్, నందిని, తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ నిరంతరం కృషి చేస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్ కంభంపాటి శంకర్ అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల ఎలక్షన్లలో అన్ని ప్యానల్లో ఎస్ఎఫ్ఐ కూటమి విజయం సాధించడం పట్ల ఆదివారం మునుగోడు బీసీ బాలికల హాస్టల్‌లో మిఠాయి పంపిణీ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి,అఖిల, దీపికా, సోని, కల్పన, నందిని తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : సెంట్రల్ వర్సిటీలో ఎస్ఎఫ్ఐ కూటమి విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం స్థానిక బాలికల హాస్టల్‌లో మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర సైదా నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు వదుద్, దామరచర్ల కార్యదర్శి వీరన్న, మనోహర్, రవి, మహేష్, తరుణ్, సమద్, ఉపేందర్, ఇందుమతి, అంజలి, స్రవంతి, కార్తీక, సింధు, రజిత, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి



దామరచర్ల

సంఘాల ఎలక్షన్‌లో అన్ని ప్యానల్‌లో ఎస్ఎఫ్ఐ కూటమి విజయం సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దామరచర్లలో ఆదివారం బాణసంచా కాల్చి సంబురాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర సైదానాయక్, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనునాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, రవి, శ్రీకాంత్, సర్దార్, చంటి, నవీన్ సర్దార్, నరసింహారావు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన జాతీయ విద్యావిధానం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం

- ప్రొఫెసర్ చక్రధర్‌రావు

నవతెలంగాణ-నల్లగొండ

నూతన జాతీయ విద్యా విధానం 2020 భారత రాజ్యాంగ సమాఖ్య స్ఫూర్తికి, భారత జీవన విధానానికి, బిన్న సంస్కృతులకు విరుద్ధమని విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కే.చక్రధర్‌రావు అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటి అధ్వర్యంలో ఆదివారం నల్లగొండ పట్టణంలోని టీఎన్‌జీఓ భవన్‌లో "నూతన జాతీయ విద్యా విధానం 2020" పై జిల్లా గౌరవాధ్యక్షులు ఆర్.విజయ్‌కుమార్ అధ్యక్షతన జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నూతన జాతీయ విద్యా విధానంపై కేంద్రం కమిటీలు వేయడం, కమిటీలు ఇచ్చిన రిపోర్టును పక్కకు పెట్టడం, పార్లమెంట్‌లో చర్చకు పెట్టకుండా క్యాబినెట్ ఆమోదించడం ఇదంతా ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు.సెక్యులర్ విద్యను ప్రోత్సహించకుండా జ్యోతిష్యం, భగవద్గీతకు సంబంధించిన మత మౌఢ్య కోర్సులకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా ఉంధన్నారు. కేంద్రం వేసిన కమిటీలో విద్యా రంగానికి సంబంధించిన విద్యారంగ నిపుణులు లేరన్నారు. అంతా కేంద్ర ప్రభుత్వ అధికారుల బృంధమే ఉంధన్నారు. వారికి విధ్యా విధానాలపై అవగాహన లేదని తెలిపారు. అలాంటి విధానాలు ఈ దేశ పరిస్థితులకు అనువైనవి కావన్నారు.

సామాన్యులకు అంధని ద్రాక్ష

ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ

విద్య అనేది ఉమ్మడి జాబితాలోని అంశం..కాని రాష్ట్రాల ఆలోచనలను, యూనివర్సిటీ ప్రొఫెసర్‌ల అభిప్రాయాలను



పరిగణలోకి తీసుకోకుండానే ఏకపక్షంగా కేంద్రం నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రాల అభిప్రాయాలనుగాని పార్టీల అభిప్రాయాలను గాని కనీసం చర్చ కోసం కూడా యూనివర్సిటీలకు కూడా పంపలేదన్నారు. కేంద్ర క్యాబినెట్ ఆమోదించి అమలులోకి తెచ్చే ప్రయత్నం చేస్తుంధన్నారు. పాలకులు ప్రజల ఆకాంక్షల వెలుగులో విధానాలు రుపొందించకుండా..వారి ప్రయోజనాల కోసం రుపొందిస్తున్నారన్నారు. ఈ జాతీయ విద్యా విధానంతో ప్రయివేటీకరణ, కార్పోరేటికరణ, కాషాయికరణ పెరిగిపోయి సామాన్య విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా మారే ప్రమాదం ఉంధన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.సోమయ్య, డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భాస్కర్, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య, మానవ హక్కుల వేదిక బాధ్యులు గోసుల మోహన్, విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు పీ.వెంకులు, ప్రధాన కార్యదర్శి కే.రత్నయ్య, కస్తూరి ప్రభాకర్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, కే.పర్వతాలు, జ్వాలా వెంకటేశ్వర్లు, ఇందూరి సాగర్, పందుల సైదులు, కొండేటి మురళి తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలులో తెలంగాణ అగ్రగామి

- జెడ్పీ చైర్మెన్ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే అగ్రగామిగా ఉందని జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని ఏపీ లింగోటం గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆదివారం వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో నాణ్యమైన విద్యుత్ రైతుబంధు, రైతు భీమా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్, పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఏపీ లింగోటం గ్రామంలో మట్టి లేని రోడ్లను చేయడం లక్ష్యంగా ఇప్పటికే 60 లక్షల రూపాయలు వెచ్చించామని చెప్పారు. ఆరోగ్య ఉప కేంద్రాన్ని త్వరలోనే 20 లక్షల రూపాయలతో పనులు మొదలు పెట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ రెగట్టే మల్లికార్జున్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ నూకల శంకర్, ఎంపీటీసీ బొక్క కనకమ్మ భూపాల్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండెగోని యాదగిరిగౌడ్, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ పాలమోహన్, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

భూ కబ్జాదారుల నుంచి రక్షణ కల్పించాలి

- పాస్ పుస్తకాల మంజూరులో అధికారుల జాప్యం

నవతెలంగాణ-మిర్యాలగూడ



భూ కబ్జాదారుల నుంచి రక్షణ కల్పించాలని బాధితులు తాహేరా బేగం, సాబెర్ బేగం, లతిఫా బేగం, నస్రీన్ సుల్తానాలు కోరారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో వారు విలేకర్లతో మాట్లాడారు. ప్రకాష్ నగర్ కాలనీ సర్వే నెం. 803లో తమకు 2.38 గుంటల భూమి ఉందని, అందులో 0.38 గుంటలు ఎన్నెస్పీ కెనాల్ కోసం పోగా మిగిలిన 2 ఎకరాలకు అవార్డు కూడా పొందినట్లు తెలిపారు. సర్వే నెంబర్ 802లో మందుల ఎల్లయ్యకు భూమి ఉంటే అతను వేరే వారికి అమ్ముకున్నడని, ఇప్పుడు తన సర్వే 803 లో భూమి ఉన్నట్లు సృష్టించి మా భూమిని ఆక్రమించుకోవలని చూస్తున్నారని ఆరోపించారు. మందులు ఎల్లయ్య, మందుల అశోక్, సమీర్‌లు మారుతిరావు గ్యాంగ్‌తో కలిసి భూమిని కబ్జా చేయాలని చూశారని, మేము పోలీసులకు ఫిర్యాదు చేస్తే పోలీసులు విచారించి వారిపై కేసు నమోదు చేశారని తెలిపారు. మా భూమి విషయంపై ఆర్డీఓకు సంప్రదిస్తే ధరణిలోనీ పేరే ఉన్నదని పట్టా చేసుకోవాలని సలహా ఇచ్చారని, వారి సూచన మేరకు తహశీల్దార్‌ను కలిసి పాస్ బుక్ కోసం దరఖాస్తు చేసుకుంటే పాస్ బుక్ ఇవ్వకుండా కార్యాలయం చుట్టూ తిప్పుకుంటన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాస్‌బుక్ ఇస్తానంటున్నారని కానీ ఇవ్వటం లేదని, దీనికి కౌన్సిలర్ మలగం రమేష్ అడ్డుకుంటున్నారని ఆరోపించారు. రికార్డు పరంగా తమకే అన్ని హక్కులు ఉన్నపటికీ తహసీల్దార్ పాస్ పుస్తకాలు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగరీత్యా వేరే ఊరికి వెళ్లినంత మాత్రాన తమ భూమి కబ్జా చేయడం అన్యాయమని తెలిపారు. వెంటనే మాకు పాస్ బుక్‌లు ఇవ్వాలని, ఉన్నతధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు.

'సమాచార హక్కు చట్టంపై దేశవ్యాప్తంగా అవగాహన కల్పిస్తాం'

నవతెలంగాణ-నల్లగొండ రూరల్



దేశంలోని అన్ని రాష్ట్రాలలో సమాచార హక్కు పరిరక్షణ సమితి కమిటీలు ఏర్పాటు చేసి సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పిస్తామని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మరబైన కేశవులు అన్నారు. ఆదివారం ఆర్ అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రంగా 2009లో ప్రారంభమైన సమాచార హక్కు పరిరక్షణ సమితి జిల్లా రాష్ట్ర జాతీయస్థాయిలో విస్తృతంగా కార్యకలాపాలు నిర్వహిస్తుందన్నారు. మార్చి1న దేశ రాజధాని ఢిల్లీలో సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మెన్‌గా ప్రమాణ స్వీకారు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి సామన్యుడిని చైతన్యం చేయడంతో పాటు అవినీతి పై పోరాటం చేసేందుకు, ప్రశ్నించే గొంతుకలను తయ్యారు చేసేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రమాణ స్వీకారం సందర్భంగా నేడు నల్లగొండ సంచార హక్కు పరిరక్షణ సమితి కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరుతున్న ర్యాలీనీ రెవెన్యూ డివిజనల్ అధికారి జయచంద్రారెడ్డి, డీఎస్పీ నర్సింహారెడ్డిలు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో అపెక్స్ కమిటీ సభ్యుడు కోట్ల రామలింగం, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ బండమీది అంజయ్య, రాష్ట్ర నాయకురాలు జీనుగు జ్యోతిరెడ్డి, జిల్లా మహిళా విభాగం కన్వీనర్ సదాలక్ష్మి యాట మల్లయ్య జిల్లా నాయకులు తిరునగరి శ్రీనివాసరావు, ప్రభాకరరెడ్డి, మేకల శ్రీహరి, జీనుగు వెంకటరెడ్డి, గాదె ప్రణయ్ కుమార్, భోనగిరి సందీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సైంటిఫిక్ టెంపర్‌ను పెంచాలి

- హార్టికల్చర్ ఆఫీసర్ రావుల విద్యాసాగర్

నవతెలంగాణ-కేతపల్లి



విద్యార్థుల్లో సైంటిఫిక్ టెంపర్‌ను పెంచాలని నకిరేకల్ నియోజకవర్గ హార్టికల్చర్ ఆఫీసర్ రావుల విద్యాసాగర్ అన్నారు. ఆదివారం మండలంలోని బండపాలెం గ్రామంలో జ్ఞానాదర్శ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన ఆటల, క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యాసాగర్ హాజరై మాట్లాడారు. విద్యార్థి స్థాయి నుంచే శాస్త్రీయ దృక్పదంతో ఆలోచించే విధంగా చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడ్తాయన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ప్రతినిధులు కే. ప్రభాత్, సిహెచ్.నాగయ్య, సిహెచ్.అశోక్, జిల్లా దానెలు, పీ. శ్రీను, రాజు, లోకేష్, లిఖిత, సాయ్ చరణ్, హర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనే కేసీఆర్ లక్ష్యం

నవతెలంగాణ-నకిరేకల్



ప్రజలందరికీ మౌలిక వసతులు కల్పించడమే కేసీఆర్ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. ఆదివారం నకిరేకల్ మున్సిపాలిటీలో రూ. 50 లక్షల వ్యయంతో నిర్మించే ఎస్సీ వైకుంఠ ధామ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.17 లక్షలతో కొనుగోలు చేసిన వైకుంఠ రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది స్వలాభం కోసం అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీపడేది లేదన్నారు. ప్రతి విషయంలో రాజకీయం చేయాల్సిన అవసరం తమకు లేదన్నారు. తప్పుడు ప్రచారాలతో లేనిపోని నిందలతో రాజకీయ పబ్బం గడిపితే ప్రజలు ఎప్పటికీ సహించరని హెచ్చరించారు. సమస్యలు సృష్టించి అలజడులు ప్రోత్సహించే వ్యక్తిత్వం తనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్, జెడ్పీటీసీ మాధ ధనలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఎంజీయూలో కొవ్వొత్తుల ప్రదర్శన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ యూనివర్సిటీలో బీటెక్ విద్యను అభ్యసిస్తున్న నవీన్ హత్యకు నిరసనగా ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ శనివారం రాత్రి మహాత్మా గాంధీ యూనివర్సిటీలో 150 మంది విద్యార్థులు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు.

అనుదినం జనస్వరం



నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

సోమవారం 27 ఫిబ్రవరి 2023

ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించండి

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రీన్ బకెట్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను, రెడ్ బకెట్ బిర్యానీ సెంటర్‌ను తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ వచ్చిన కష్టమర్లకి స్వచ్ఛతతో కూడిన ఆహార పదార్ధాలను అందించాలన్నారు.పరిశుభ్రత పాటించాలని, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు అందించాలన్నారు. అదే విధంగా వెలిశాల గ్రామంలో డీకే ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రజిని రాజశేఖర్, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, కౌన్సిలర్ బత్తుల శ్రీను పాల్గొన్నారు.



మృతుని కుటుంబసభ్యులకు బియ్యం అందజేత

నవతెలంగాణ-నూతనకల్

ఇటీవల మండలపరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన పోలేపాక నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందాడు.ఆదివారం అదే గ్రామానికి చెందిన స్థానికులు ఎక్సైజ్‌సిఐ బిక్కి గురవయ్య బిక్కి ఓంకార్‌లు మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి వారికి క్వింటా బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో కందాల శంకర్‌రెడ్డి, అల్లిపురం సంజీవరెడ్డి, అల్లిపురం సంజీవరెడ్డి, పోలేపాక నగేష్, బత్తుల సోమయ్య, తిరు మలేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



భవిష్యత్ బీఆర్ఎస్‌దే

- సీఎం కేసీఆర్ నాయకత్వం మీద పెరుగుతున్న విశ్వసనీయత
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

దేశ రాజకీయాలలో భవిష్యత్ మొత్తం బీఆర్‌ఎస్‌దేనని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.రాష్ట్రంలో 2014 నుండి జరుగుతున్న అభివృద్ధి ,అమలవుతున్న సంక్షేమ పథకాలతో యావత్ భారతదేశం ఇటు వైపే చూస్తుందన్నారు.కాంగ్రెస్ నేత, ఆలిండియా ముస్లిం రిజర్వేషన్ కమిటీ పోరాట సమితి అధ్యక్షుడు ఎండి. ఖాలేద్ అహ్మద్ ఆదివారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాస ప్రాంగణంలో మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన సరిహద్దు రాష్ట్రాల ప్రజలు తమ తమ ప్రాంతాలను తెలంగాణలో కలపాలని డిమాండ్ చేస్తున్నారన్నారు.డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ అదే పనిగా ఊదర గొడుతున్న బీజేపీ ఏలుబడిలోని కర్నాటక రాష్ట్రంలో ఈ డిమాండ్ చేస్తున్న అంశాన్ని ఆయన



గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, జెడ్పీ వైస్‌చైర్మెన్ వెంకటనారాయణగౌడ్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ పుట్ట కిషోర్, 21వ వార్డు ఇన్‌చార్జి రహీం (పిల్లు), మున్సిపల్ కౌన్సిలర్ మడిపల్లి విక్రమ్, సీనియర్ నాయకులు సయ్యద్ సలీం, బైరు వెంకన్నగౌడ్, మద్ది శ్రీనివాస్‌యాదవ్,గౌస్‌ఖాన్,ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తల కుటుంబాలకు అండగా బీఆర్ఎస్

నవతెలంగాణ-తుంగతుర్తి

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని,కార్యకర్తల కుటుంబాలకు అండగా బీఆర్ఎస్ ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు.ఆదివారం మండలపరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త మల్లెపాక దయాకర్ ప్రమాదంలో చనిపోయినందున,అతని భార్య పూలమ్మకు రూ.2 లక్షల బీమాచెక్కును అందజేసి మాట్లాడారు.ఈ మేరకు పార్టీ కార్యకర్తలు ప్రమాదవశాత్తు చనిపోతే,వారి కుటుంబసభ్యులకు అండగా నిలిచేందుకు ఈ ప్రమాదబీమా సదుపాయం కల్పిస్తున్నట్టు తెలిపారు.అభివృద్ధిలోనే కాకుండా పార్టీ కార్యకర్తల కోసం నిరంతరం పరితపించే బీఆర్ఎస్ అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య,వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్,సర్పంచ్ నకిరేకంటి విజయ్,మెంతబోయిన సింహాద్రి, గ్రామ అధ్యక్షులు వగలగాని లింగయ్య,అయోధ్య, ఉప్పలయ్య పాల్గొన్నారు.



రేషన్ షాపులను తనిఖీ చేసిన ఆర్డీఓ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణ పరిధిలోని 27, 31వ రేషన్ షాపులను ఆర్డీఓ వెంకారెడ్డి ఆదివారం తనిఖీ చేసి రిజిస్టర్లను పరిశీలించారు. వినియోగదారులకు అందుతున్న సరుకుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి ఫిర్యాదులు లేకుండా వినియోగదారులకు ప్రభుత్వం అందిస్తున్న సరుకులను సరఫరా చేయాలని ఆయన ఈ సందర్భంగా షాప్ యజమానులను కోరారు. ఈ కార్యక్రమంలో డీటీసీఎస్ రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సిమెంట్ బెంచీల ఏర్పాటు

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపాలిటీ పరిధిలోని సాయిబాబా దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దాత సుంకి వీరస్వామి సహాయంతో గుడి వద్ద సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేయించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జలగం రామచంద్రయ్యగౌడ్,కార్యదర్శి ఐత శ్రీనివాస్,కోశాధికారి సురేష్‌కుమార్ ,లయన్స్ క్లబ్ సభ్యులు కృష్ణమాచారి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లోనూ ముందుండాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని గ్రీన్‌వుడ్ పాఠశాలలో ఐదవ వార్షికోత్సవ దినోత్సవ వేడుకలు శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టెక్స్‌రియల్ ఆఫీసర్ జనార్ధన్, ఎంఈఓ సైదానాయక్, మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ జక్కుల నాగేశ్వరరావు, డాక్టర్ శివప్రసాద్, బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ ప్రిన్సిపల్ థామస్‌రెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థులు పాఠశాలలో విద్యతోపాటు ఆటపాటల్లోనూ సాంస్కృతిక రంగంలోనూ, మారుతున్న సాంకేతిక





పరిస్థితులలో అన్ని రంగాలలో ముందుండాలన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించినప్పుడే విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు. కష్టపడి చదివిన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం పాఠశాలలు జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విజేతలైన విద్యార్థులకు గ్రీన్ బోర్డు పాఠశాల చైర్మెన్ తుమ్మ సరిత మరెడ్డి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఏవీ.రావు, ప్రిన్సిపల్ రాజారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



బీఆర్ అంబేద్కర్ విగ్రహా ఏర్పాటుకు శంకుస్థాపన

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

పాత సూర్యాపేట గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు విగ్రహ దాత వరికుప్పల లింగయ్య శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పన్నాల అలివేలు,మాజీ ఎంపీటీసీ పాటి కరుణాకర్‌రెడ్డి, సామ నర్సిరెడ్డి, గోపగాని మల్లయ్య, మాజీ సర్పంచ్ టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పుట్టల శ్రావణ్‌కుమార్, ఆత్మకూర్‌ఎస్ మండల అధ్యక్షుడు డాక్టర్ బొడ్డు మల్సూర్, ఆర్‌ఎంపీ మండలఉపాధ్యక్షుడు సూరారపు నాగయ్య,టీఎమ్మార్పీఎస్ గ్రామఅధ్యక్షుడు ఎడవల్లి నాగేందర్, గ్రామ ఉపాధ్యక్షుడు తలకొప్పులఎల్లయ్య, ఐదవ వార్డు సభ్యులు సూరారపు మరియమ్మ వెంకన్న పాల్గొన్నారు.



'విద్యార్థుల తల్లిదండ్రులు కన్నా కలలు నెరవేర్చాలి'

నవతెలంగాణ-కోదాడరూరల్

విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులు కన్న కలలను నెరవేర్చాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి శంకర్, వ్యక్తిత్వ వికాస నిపుణులు చారుగండ్ల రాజశేఖర్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణ పరిధిలోని బాలాజీ నగర్‌లో గల బాలికల గిరిజన ఆశ్రమ వసతి గృహంలో పదవ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. పదవ తరగతి పరీక్షల్లో11 పేపర్లకు బదులుగా ఆరు పేపర్లతోనే పరీక్ష నిర్వహిస్తున్నందున పరీక్ష విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యం కోసం అలుపెరగకుండా శ్రమిస్తే విజయం మీ సొంతం అవుతుందని తెలిపారు. అనంతరంపాఠశాలలో నిర్మించిన పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి వంగపల్లి పద్మ రామకృష్ణ ఉపాధ్యాయులు సుజాత, స్వరూప, రేణుక, స్వాతి, ఉష తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ గెలుపు పట్ల హర్షం



నవతెలంగాణ-సూర్యాపేట

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘ ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ కూటమి ఘనవిజయం సాధించడం పట్ల ఆదివారం స్థానిక 60 అడుగుల రోడ్డులో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ మాట్లాడుతూ మతోన్మాద ఏబీవీపీ గూండాలు అరాచకం సృష్టించిన దాడులు, దౌర్జన్యాలు చేసిన విద్యార్థులు చైతన్యవంతమై ఎస్ఎఫ్ఐ కూటమికి పట్టం కట్టారన్నారు.అధ్యయనం, పోరాటం, నినాదాన్ని ముందుకు తీసుకుపోతు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు.మతోన్మాద భావాలను విద్యార్థి ప్రపంచం తిరస్కరించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బానోత్ వినోద్‌కుమార్, జిల్లా కార్యదర్శి జిల్లేపల్లి నర్సింహారావు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కాసాని కిషోర్,బోయిల్ల నవీన్, సానబోయిన ఉపేందర్, భద్రయ్య ,గడ్డం వినోద్, వినయ్, పవన్, అరుణ్,లెనిన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు, గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ప్రెసిడెంట్ ముప్పారపు నరేందర్ అన్నారు.ఆదివారం స్థానిక బేటీమూన్ పాఠశాలలో పద్మశాలి యువజన సంఘం, గ్రీన్ క్లబ్ ట్రస్ట్, ది క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అపోలో డయాగ్నస్టిక్ సెంటర్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత డయాబెటిక్, కొలెస్ట్రాల్ పరీక్షలను వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రతి మనిషి వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు.శారీరక శ్రమ, వ్యాయామం చేయక పోవడం వలన సూర్యరశ్మి లోపం వలన అనారోగ్యం పాలవుతున్నామని పేర్కొన్నారు. వ్యాధి నిర్ధారణ పరీక్షల వల్ల వచ్చే వ్యాధులను ముందుగానే పసికట్టి జాగ్రత్తగా ఉంటూ తగిన వైద్యం పొందే అవకాశం ఉందన్నారు. ఇప్పటివరకు నిర్వహించిన ఐదు ఉచిత పరీక్షల శిబిరాల్లో సుమారు 2000 ల మంది వరకు పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు.మహిళా దినోత్సవం సందర్భంగా తక్కువ ధరకే మహిళలకు డి విటమిన్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ పెండెం చంద్రశేఖర్, గ్రీన్‌క్లబ్ ట్రస్ట్ ప్రెసిడెంట్ ముప్పారపు నరేందర్,సెక్రెటరీ డాక్టర్ తోట కిరణ్, లయన్స్ క్లబ్ ట్రెజరర్ రాచకొండ శ్రీనివాస్, బజ్జూరి శ్రీనివాస్, తెరటపల్లి సతీష్, పద్మశాలి సంఘం నాయకులు ఎలగందుల సుదర్శన్, పున్న వెంకన్న, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు మిట్టకోల యుగందర్, మిట్టపల్లి రమేష్, ది క్లాత్ మర్చంట్ అసోసియేషన్ నాయకులు దూలం నగేష్, అనంతుల రాజేశ్వర్ రావు, అపోలో డయాగ్నస్టిక్ నిర్వాహకులు గంజి రామ్ చరణ్, రాపోలు సంతోష్, కుక్కడపు సాలయ్య, సందీప్, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



ముత్యాలమ్మగుడికి ఎమ్మెల్యే విరాళం

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపల్ పరిధిలోని ఐదవ వార్డులో శ్రీ ముత్యాలమ్మ తల్లి గుడి నిర్మాణానికి తుంగతుర్తి శాసనసభ్యులుడా.గాదరి కిషోర్‌కుమార్ రూ.50 వేలను మున్సిపల్ చైర్‌పర్సన్ రజిని రాజశేఖర్ ద్వారా విరాళంగా అందజేశారు.మున్సిపల్ చైర్‌పర్సన్ రజిని రూ.లక్ష విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మార్చి 1, 2, 3 తేదీలలో మిర్యాలగూడలో నిర్వహించే గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ పిలుపునిచ్చారు. మండల పరిధిలోనే మేగ్యాతండా, దుబ్బతండ, న్యూబంజారాహిల్స్, జానారెడ్డినగర్ తండాలలో మహాసభ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, నిరంతరం పనిచేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తూనే, వాగ్దానాలు అమలు కోసం రాజీలేని పోరాటం నిర్వహిస్తుందన్నారు. బహిరంగ సభకు వివిధ రాష్ట్రాలతో పాటు మన రాష్ట్రంలోనే 33 జిల్లాల నుండి 1000 మంది మేధావులు, ప్రముఖులు, గిరిజన ఉద్యమకారులు, ప్రజా ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. మండలంలోని వివిధ తండాల నుండి గిరిజనులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, గిరిజన సంఘం మండల నాయకులు జగపతి, శంకరు, నెహ్రూ, వెంకన్న, సైదా, బిమ్లా, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇండ్లు, స్థలాలు మంజూరు చేయాలి

నవతెలంగాణ-చిలుకూరు

అర్హులైన నిరుపేదలను గుర్తించి వెంటనే ఇండ్లు, స్థలాలు, డబల్ బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారసాని వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండలంలోని బేతావోలు గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. ఇండ్లు లేని నిరుపేదలు ఎంతోమంది ఒక ఇంట్లో నలుగురు కాపురాలు చేస్తున్నారన్నారు. బేతవోలు గ్రామంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను నేటి వరకు పంపిణీ చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. వీలైనంత త్వరలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పంపిణీ చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మైలార్శెట్టి లింగయ్య, గట్టు లింగయ్య, పిల్లి వీరమల్లు, గద్దపాటి నాగమణి, నిమ్మల సైదులు, పేలారుశెట్టి లింగయ్య, ఎస్ కే .మైబెల్లి తదితరులు పాల్గొన్నారు.



కంఠమహేశ్వర స్వామి ఆలయానికి రూ.లక్ష విరాళం

నవతెలంగాణ-మోతె

మండలపరిధిలోని రాఘవపురం గ్రామంలో నిర్మిస్తున్న గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన కంఠమహేశ్వర స్వామి ఆలయానికి క్రీ.శే పొదల చంద్రయ్య కుమారులు పొదిల ప్రదీప్‌కుమార్‌గౌడ్, దిలీప్‌కుమార్‌గౌడ్, రవీందర్‌గౌడ్ ఆదివారం దేవాలయం సమీపంలో రూ.1,00,116 మరో దాత బోడ్రాజు మల్లయ్య విద్యుత్ మోటర్‌గౌడ పెద్దలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుశ్చార్ల సోమయ్యగౌడ్, కారింగుల శ్రీనివాస్‌గౌడ్, జలగం తిరుపతయ్యగౌడ్,పాలకూరి కన్నయ్యగౌడ్, బత్తిని రాములుగౌడ్,దుశర్ల వెంకన్నగౌడ్, సుమన్‌గౌడ్, బట్టిపల్లి నాగమల్లయ్యగౌడ్, బూడిద లింగయ్యగౌడ్, దుశర్ల సత్యనారాయణగౌడ్,కోలా లింగయ్యగౌడ్, కారింగుల కిరణ్‌గౌడ్, బూడిద సాయిలుగౌడ్, కారింగుల లింగమూర్తి పాల్గొన్నారు.



జీపీ కార్మికుల మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-గరిడేపల్లి

ఈనెల 28న ఇంద్ర పార్క్‌లో జరిగే గ్రామ పంచాయతీ కార్మికుల మహాసభను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు షేక్ యాకూబ్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంఎస్ భవన్‌లో జీపీ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలను అందజేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడితే కాంట్రాక్ట్ వ్యవస్థ లేకుండా చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాల కాలం గడిచినా పర్మినెంట్ చేయకపోవడం విడ్డూరమన్నారు.ఈ కార్యక్రమంలో రాజు, బాలకృష్ణ, వెంకటేశ్వర్లు, ఇసాక్, ముత్యాలమ్మ, వెంకటరత్నం, దామోదరచారి, రాజలింగం, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



చిరు వ్యాపారులకు అండగా ఉంటాం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామానికి చెందిన యరమాల చిరంజీవి చిరు వ్యాపారం కిరాణా దుకాణాన్ని ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి అవకాశాలు సృష్టించుకోవాలని, చిరు వ్యాపారమే చింతలేని వ్యాపారమని యారమాల చిరంజీవి వ్యాపారం దినదినాభివృద్ధి సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యరమాల క్రాంతికుమార్, మండల యూత్ అధ్యక్షులు కంచుకంటి గోపి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కలకొండ బాలకృష్ణ, హ్యూమన్ రైట్స్ కమీషన్ ఇన్‌చార్జి గోసు గోపీనాథ్, యూసుఫ్ సార్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఆరోగ్యబీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

సూర్యాపేట:కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల కోసం ప్రవేశ పెట్టిన ఆరోగ్యశ్రీ, ఆయిష్మాన్ భవ ఉచిత ఆరోగ్యబీమా ఆన్‌లైన్ నమోదు కార్యక్రమాన్ని 45 వార్డ్ ప్రజలతో పాటు పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ తెలిపారు.ఆదివారం స్థానిక 45 వార్డ్ లోని గండూరి జానకమ్మ వాటర్‌ప్లాంట్‌లో ఆరు రోజులుగా ఏర్పాటుచేసిన ఆరోగ్య శ్రీ అయుష్మాన్ భవ ఉచిత ఆన్లైన్ ప్రక్రియ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో మున్ముందు వార్డు ప్రజలతో పాటు పట్టణ ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.రూ.5 లక్షల వరకు ఉచితంగా ఆరోగ్యబీమా ద్వారా సద్వినియోగం చేసుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బేజుగం ఫణి,వెంకటేశ్, సాలయ్య, భిక్షం,సతీష్, ఇస్మాయిల్ , సందీప్, ఆపరేటర్స్ ఆనందం పాండు, గుగులోత్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



అమ్మాయమ్మకు నివాళులు

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపల్ పరిధిలోని మాలిపురం గ్రామంలో మాజీ సర్పంచ్ గంటభిక్షంరెడ్డి మాతృమూర్తి అమ్మాయమ్మ ఇటీవల కాలం మరణించడంతో వారి చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్ పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

యాదాద్రిభువనగిరి

4

సోమవారం 27 ఫిబ్రవరి 2023

ఆయుష్మాన్ భారత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆన్‌లైన్ నిర్వాహకులు వంశీ కోరారు. మండలకేంద్రంలో పోచమ్మ గుడి ఆవరణలో ఆదివారం ఆయుష్మాన్ భారత్ ఆన్‌లైన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తికి రూ.5 లక్షల విలువైన ఆరోగ్య బీమా వైద్య సదుపాయం కలుగుతుందన్నారు.ఆయుష్మాన్ భారత్ హెల్త్‌కార్డు ఆన్‌లైన్‌లో నమోదు చేయడం ద్వారా ప్రతి వ్యక్తి పూర్తి వివరాలు నమోదు చేయబడతాయన్నారు.ఈ కార్యక్రమంలో పులిపలుపుల మహేష్ ,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మంతపురిలో స్కిల్ టెస్ట్

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలం మంతపురి గ్రామంలో నూతన మత్స్యశాఖ సొసైటీ ఏర్పాటు చేసుకునేందుకు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా మత్స్యశాఖ అధికారులు రాజారామ్ నర్సింగరావు స్కిల్ టెస్ట్ ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా మత్స్య కార్మికుల చేత చేపలు ఎలా పట్టాలి అనే దానిపై అవగాహన కల్పించారు. ట్రయల్ వేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాథ్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బోయిని ఝాన్సీ ,మత్స్యశాఖ కార్మికులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) ప్రజా ఉద్యమాలకు తోడ్పాటునందించండి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్**

నవతెలంగాణ-భువనగిరి



ధరల పెరుగుదల, మతోన్మాదం, స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సీపీఐ(ఎం) ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తుందని, ఈ ప్రజా ఉద్యమాల నిర్వహణకు ప్రజలంతా సహకరించి ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ పిలుపునిచ్చారు. ఆదివారం భువనగిరి పట్టణకేంద్రంలో నిర్వహించిన ఇంటింటికి సీపీఐ(ఎం) మెగా క్యాంపెయిన్ కార్యక్రమంలో జహంగీర్ పాల్గొని మాట్లాడారు.ఆదివారం, సోమవారం రెండు రోజులపాటు భువనగిరి పట్టణకేంద్రంలో ఇంటింటికి సీపీఐ(ఎం) మెగా క్యాంపెయన్ నిర్వహిస్తుందన్నారు.జిల్లాలో పార్టీ అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు.జిల్లా ఏర్పడిన ఏడేండ్ల కాలంలో జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం,సాగు,తాగునీటి సాధన కోసం, వ్యవసాయ కూలీ, రైతాంగ సమస్యలు, మహిళా, కార్మిక హక్కుల రక్షణ కోసం, విద్యా, వైద్యం,ఉపాధి సదుపాయాలతో పాటు, సామాజిక న్యాయం, వృత్తిరక్షణ, మూసి ప్రక్షాళన,భూ నిర్వాసితుల సమస్యలపై ఉవ్వెత్తిన ఉద్యమాలు జరిపామన్నారు.రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి పాలకులు అనేక వాగ్దానాలతో అందలమెక్కారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేకుంటే గత పాలకులకు పట్టిన గతే పడుతుందన్నారు.జిల్లాలో నత్తనడకలో ఉన్న బస్వాపురం రిజర్వాయర్ పనులు, పాలమూరు,, రంగారెడ్డి ఎత్తిపోతల పనులు అతిగతి లేని గంధమల్ల రిజర్వాయర్, అసంపూర్తిగా ఉన్న బునాదిగాని కాలువ, పిల్లాయిపల్లి కాలువ ,ధర్మారెడ్డిపల్లి కాలువలో మోసి ప్రక్షాళన,వివిధ కాలువలను గోదావరి జలాలకు అనుసంధానం, అరకోర వసతులతో ఉన్న ఎయిమ్స్, జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి,చౌటుప్పల్‌లో డిగ్రీ కళాశాల, ఆలేరులో ఆర్డీవో కేంద్రం, భూనిర్వాసితుల సమస్యలు ,రామన్నపేటు భువనగిరి నాలుగులైన్ల రోడ్డు, ఇండ్లు ,ఇంటి స్థలాలు, పెన్షన్లు, ప్రాణాలను హరిస్తున్న కాలుష్యం ఇలా అనేక సమస్యలు జిల్లాల్లో ఉన్నాయన్నారు.కార్యక్రమంలో అధ్యయనం చేసిన సమస్యలపై మార్చి, ఏప్రిల్ మాసాల్లో ప్రజా పోరాటాలకు పార్టీ సిద్ధమవుతుందన్నారు.ఈ పోరాటాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని ఉద్యమ నిర్వహణకు ఆర్థికంగా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ,బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజ్, కల్లూరు మల్లేశం, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి,పైళ్ల లింగారెడ్డి, మాయకృష్ణ ,దయ్యాల నర్సింహ, సిర్పంగి స్వామి ,గడ్డం వెంకటేష్, మండల కార్యదర్శి రేకల శ్రీశైలం, పోతరాజు జహంగీర్, బండారు శ్రీరాములు, పీఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, బోడభాగ్య, మంచాల మధు, కోట రామచంద్రారెడ్డి, గాడిశ్రీనివాస్, తీగల వెంకటేష్, దొడ్డి భిక్షపతి,గంధమల్ల మాతయ్య, పల్లెర్ల అంజయ్య, కొండ అశోక్, కొండాపురం యాదగిరి ,బందెల ఎల్లయ్య, కూకుట్ల కృష్ణ, వడ్డెబోయిన వెంకటేష్ పాల్గొన్నారు.



అనుమతి లేకుండా విగ్రహాలు పెడితే చర్యలు తప్పవు

- **ఏసీపీ ఉదయ్‌రెడ్డి**

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మండలంలోని పోచంపల్లి ప్రధాన రహదారి మధ్యలో అనుమతి లేకుండా విగ్రహాలు పెట్టినట్టయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చౌటుప్పల్ ఏసీపీ ఉదయ్‌రెడ్డి హెచ్చరించారు.ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విగ్రహ కమిటీ సభ్యులకు కౌన్సెలింగ్ ఇచ్చారు.రోడ్డు మధ్యలో పెట్టినట్టయితే ఇష్టం వచ్చినట్లు విగ్రహాలు ఏర్పాటు చేయడం వల్ల ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందని చెప్పారు. ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు.పద్మశాలి బహుజన సంఘం నేతన్న విగ్రహం,గౌడన్న సంఘం సర్దార్ పాపన్నవిగ్రహం, ఎరుకల సంఘం ఏకలవ్యుడు విగ్రహం,బహుజన సంఘం జ్యోతిరావు బాపులే విగ్రహం ,వామపక్ష పార్టీలు పుచ్చపల్లి సుందరయ్య విగ్రహాన్ని పర్మిషన్ లేకుండా విగ్రహాలు పెట్టుటకు ప్రయత్నిస్తునారని తెలియడంతో ఆయా విగ్రహ కమిటీల సభ్యులకు పోచంపల్లి ఎస్సై సైదిరెడ్డి, చౌటుప్పల్‌రూరల్ సర్కిల్‌సీఐ టి.మహేష్ సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చారు.



గోవర్ధనగిరిధారి అలంకరణ సేవలో యాదగిరీశుడు

దడునవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ఆరోరోజుకు చేరుకున్నాయి.ఉత్సవాల్లో భాగంగా ఉదయం నిత్యారాధనల అనంతరం లక్ష్మీ నరసింహ స్వామిని గోవర్ధన గిరిధారిగాగా అలంకరించి ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో యజ్ఞాచార్యులు, ఉప ప్రధానార్చకులు, అర్చక బృందం, పారాయనీకులు అత్యంత వైభవంగా ఆలయ ప్రాకారంలలో ఊరేగించారు.భగవానుడు శ్రీ కృష్ణావతారంలో ఎన్నో విలక్షణమైన లీలలు సందర్శించవచ్చు వా అపూర్వమైన లీల గోవర్ధనగిరి ధారి లీల. భగవానుడు ఇంద్రుని అహంకారాన్ని తొలగించి, తనను ఆశ్రయించిన భక్తులను కాపాడిన తీరు ఈ లీలలో దర్శించవచ్చు.ఏడు రోజులు ఏకధారగా కురిసే వర్షము నుండి గోవులను, గోపకులను రక్షించుటకు గోవర్ధన పర్వతాన్ని చిటికెన వేలుపై ధరించెను. పరమాత్మ లీలను దర్శించిన ఇంద్రుడు తన గర్వాన్ని వదిలి శరణాగతి కోరెను. శ్రీ స్వామి వారు గోవర్ధనగిరి ధారి అలంకరణ సేవలో ఆశ్రితజన రక్షణ తత్పరతను తెలియజేయునని తెలిపారు.ఈ వేడుకలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నర్సింహమూర్తి, కార్యనిర్వహణాధికారి ఎన్.గీత పాల్గొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలు

బ్రహ్మోత్సవాల్లో భాగంగా సాయంత్రం ఆనంద శంకర్‌జయంత బృందంచే భరతనాట్య ప్రదర్శన, మంగళ బట్ బృందంచే కథక్ నృత్య ప్రదర్శన, మల్లాది బ్రదర్స్ కర్నాటక గాత్ర కచేరి నిర్వహించారు.

కార్మిక సంక్షేమాన్ని మరిచిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



ప్రజా,కార్మిక,కష్టజీవుల సంక్షేమాన్ని మరిచిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు,బడా కార్పోరేట్ సంస్థలకు సేవకులుగా మారారని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్దన్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కోశాధికారి గంటా నాగయ్య,హమాలీ రాష్ట్ర ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి లు అన్నారు.యాదగిరిగుట్ట మండలం మల్లా పురం గ్రామంలో ఆదివారం తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా 3 వ,మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు, మల్లాపురం హమాలీ యూనియన్ అధ్యక్షుడు,మాటూరి లాలయ్య అధ్యక్షతన జరిగింది.మహాసభకు ముందు యూనియన్ జండాను లాలయ్య ఎగురవేశాడు. అనంతరం మహాసభ కార్మికోద్యమంలో అసువులు బాసిన బరిగే ఆంజనేయులు తదితర అమర వీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా విప్లవ జోహార్లర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పద్మ సుదర్శన్, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజాడికుమార్, ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బర్మబాబు,హమాలీ యూనియన్ నాయకులు మోటే శ్రీశైలం, పుర్మ నర్సింహులు,కర్రె స్వామి, పుర్మ చంద్రయ్య, నాయిని మైసయ్య, తోకల నర్సింహులు, ఊరడి రామ చంద్రు, బరిగే నదార్, శామల లక్ష్మీ నరసయ్య, మోటే రాజయ్య, పుర్మ సిద్దులు, కర్రె సిద్దులు,ఉడుత మల్లేష్, పుచ్చుల నారాయణ, వడ్లకొండ బాలరాజు, జామచెట్టు వెంకట్,జిల్లా సంతోష్, ఇప్ప భిక్షపతి, సుంచు రాములు,ఓరుగంటి మై సయ్య, కాకళ్ళ కనకయ్య,రంగ కనకయ్య, బుగ్గ నర్సింహులు, కర్రె బాలయ్య,తదితరులు పాల్గొన్నారు.



ఆయిల్ ఫాం సాగుపై ఆసక్తి చూపుతున్న రైతులు

- **రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మెన్ రామకృష్ణారెడ్డి**

నవతెలంగాణ-మోత్కూరు

ఆయిల్‌ఫామ్ సాగుపై రైతులు ఎంతో ఆసక్తి చూపుతున్నారని, ఆయిల్ ఫాం తోటలు పెట్టేందుకు రైతులు ఉత్సాహంతో ముందుకు వస్తున్నారని రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు.మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాపురం గ్రామంలో రైతు కట్కూరి గిరిధర్‌రెడ్డి 12 ఎకరాల స్థలంలో ఆయిల్ ఫాం మొక్కలు నాటుతుండగా ఆదివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మొక్కనాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంట నూనెల ఉత్పత్తిలో ఆయిల్ ఫామ్ సాగు ఎంతో ముఖ్యమని గుర్తించి సీఎం కేసీఆర్ కృషితో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో రైతులకు సాగుపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నట్టు చెప్పారు. నీటి వసతి ఉంటే చాలా తక్కువ పెట్టుబడితో ఆయిల్‌తోటలు సాగు చేయవచ్చన్నారు.మొక్కల పంపిణీ నుంచి డ్రిప్ కోసం, మూడేండ్ల వరకు ఎ పలు రకాల ప్రోత్సాహకాలు అందిస్తున్నామన్నారు.మొక్కలు నాటిన మూడేండ్ల నుండి 30 ఏండ్ల వరకు పంట దిగుబడి వస్తుందన్నారు.మార్కెట్లో కూడా ఆయిల్ గెలలకు మంచి డిమాండ్ ఉందని తెలిపారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆయిల్ ఫాం సాగుకు రైతుల నుంచి మంచిస్పందన వస్తుందన్నారు.తన స్వంత జిల్లా యాదాద్రి జిల్లాలో కూడా సాగును పెంచాలన్న లక్ష్యంతో ప్రత్యేక కృషితో మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో నర్సరీ ఏర్పాటు చేసి 3 లక్షల మొక్కలు పెంచుతున్నామన్నారు.ఆయిల్ ఫాం సాగుపై రైతులకు అవగాహన కోసం డైరీలు కూడా ముద్రించి అందజేస్తున్నట్టు తెలిపారు.అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, కౌన్సిలర్లు బొడ్డుపల్లి కల్యాణ్‌చక్రవర్తి, కూరెళ్ల కుమారస్వామి, ఆయిల్‌ఫెడ్ జిల్లా అధికారి ప్రవీణ్, ఫీల్డ్‌ఆఫీసర్ మమత, నాయకులు చేతరాశి వీరస్వామి, మలిపెద్దిరాంరెడ్డి, యశ్వంతాచారి, తాడూరి గోపిరెడ్డి, అనంతరాంరెడ్డి, కృష్ణారెడ్డి, రాములు, సోమయ్య, చింతల చిన్నవెంకట్‌రెడ్డి, మల్లయ్య, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో పలువురు చేరిక

నవతెలంగాణ-వలిగొండరూరల్

హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో వలిగొండ మండలం వేములకొండ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు సుమారు 50 మంది అంబటి వెంకటేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు.పార్టీలో చేరిన వారిలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, కాడిగళ్ల రామ్‌నర్సింహ, అంబటి యాదగిరి, పూస నర్సింహ, అంబటి రఘు, అంబటి భాగ్యలక్ష్మిఅంబటి యాదమ్మ, పూస లక్ష్మయ్య కాడిగల పెద్దలింగయ్య, దీటి సత్తెమ్మ, వింజమూరు యాదయ్య గంగాధర్, రాము,అంబటి సత్తయ్య,పూసరాజు, అంబటి మురళి, దవిడబోయిన గణేష్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి, పులిపలుపుల అంజయ్య, అం బటిమోహన్, కాడిగళ్ల లింగయ్య, గాజుల మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

వామ్మో కుక్కలు...!

- **పట్టిందంటే పిక్క పీకాల్సిందే..!**
- **విధుల్లో వీధికుక్కలహల్‌చల్**

నవతెలంగాణ-బొమ్మలరామారం



మండలంలో పిచ్చికుక్కల స్వైరవిహారం చేస్తున్నాయి. మండలంలోని మర్యాల గ్రామంలో పిచ్చికుక్కల విచ్చలవిడిగా తిరుగుతూ ప్రజలను కరుస్తూ గాయాలపాలు చేస్తున్నాయి.పిచ్చికుక్కలు విహారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.రాత్రి అయితే ఎటు నుంచి ఏ పిచ్చికుక్క వచ్చి కరుస్తుందోనన్న భయం ప్రజలకు వెంటాడుతుంది.సరైన ఆహారం లభించక కొన్ని కుక్కలు, మాంసం వ్యర్థాలకు అలవాటు పడిన మరికొన్ని కుక్కలు జనాలను వెంటపడి కరుస్తున్నాయి.శనివారం గ్రామంలోని ముగ్గురు వ్యక్తుల మీద పిచ్చికుక్క వీరంగం సృష్టించింది.రెండు రోజులుగా పిచ్చికుక్క గ్రామంలో విచ్చలవిడిగా తిరుగుతూ పలువుర్ని గాయపరుస్తుండగా ప్రజలు భయపడుతున్నారు.పిచ్చికుక్కలను వెంటనే గ్రామ యువకులు కట్టలతో శనివారం రాత్రి ఊరంతా తిరిగి గాలించారు.ఊరంతా తిరిగిన దొరకకపోవడంతో గ్రామస్తులంతా కర్రలు పట్టుకుని తిరుగుతున్నారు, పిచ్చికుక్క రెండు మూడు కుక్కలను కరవడంతో పిచ్చెక్కిన కుక్కలు గ్రామంలో విచ్చలవిడిగా తిరుగుతున్నాయి.రెండు రోజులు వ్యవధిలో ముగ్గురు మీద దాడి చేశాయి.త్వరగా సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వెంటపడి కరుస్తున్న కుక్కలు..

ఇంటి నుండి బయటకు వస్తే చాలు, ఎక్కడ నుండి ఏ పిచ్చికుక్క వస్తుందో అని భయభ్రాంతులకు గురవుతున్న గ్రామ ప్రజలు. గ్రామంలో ఇటువంటి కాలంలో కుక్కలు పెడితే బాగా పెరిగింది. నెల రోజుల క్రితం మూడేళ్ల వయసున్న చిన్నారిని దవడ తీవ్రంగా గాయపరిచాయి. పిచ్చికుక్కను వెంటాడిన గ్రామస్తులు చంపేశారు. అమ్మ పీడ విరగడయింది అనేసరికి మళ్ళీ మొదలైన పిచ్చి కుక్కలు, మాంసాహారానికి అలవాటు పడ్డ కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి.వాటి నివారణకు, నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో వాటి సంఖ్య రోజురోజుకు విపరీతంగా పెరుగుతున్నది.గ్రామంలో చికెన్, మటన్ దుకాణదారులు మాంసం వ్యర్థాలను ఇష్టానుసారంగా రోడ్ల వెంట, చెరువు కట్ట, వాగుల్లో పొడుస్తున్నడంతో కుక్కలు వాటిని తింటూ మాంసానికి అలవాటు పడుతున్నాయి.దాంతో మాంసానికి అలవాటు పడిన వీధికుక్కలు ప్రజల వెంట పడుతూ కరుస్తున్నాయి.త్వరగా సమస్యను పరిష్కరించాలని పలువురు వేడుకుంటున్నారు.



కుక్కల, భారీ నుంచి కాపాడాలి

ముద్దం శశిధర్‌రెడ్డి, మర్యాల

పిచ్చికుక్కలు బారిన నుంచి ప్రజలనుకాపాడాలి.కుక్కలబెడద బాగా పెరిగింది.కుక్కలు వృద్ధులు, మహిళలను వెంటపడి కరుస్తుండడంతో తల్లిదండ్రులు పిల్లలను ఒంటరిగా పాఠశాలకు, కిరాణా షాపులకు పంపడానికి భయపడుతున్నారు.చికెన్, మటన్ దుకాణ పడేసి వ్యర్థాలను తిని కుక్కలు వీరంగం సృష్టిస్తున్నాయి.అధికారులు త్వరగా స్పందించి ప్రజలకు విముక్తి కల్పించాలి.



అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ

భువనగిరిరూరల్:భువనగిరి జిల్లాకేంద్రంలోని అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.వివరాలను పరిశీలిస్తే భువనగిరి జిల్లా కేంద్రంలోని సమ్మ చౌరస్తా నుంచి జంకాన గూడ చౌరస్తా వరకు అండర్‌గ్రౌండ్ డ్రయినేజీలుకొనసాగుతూ ఉండడంతో ఎవరు ఎలాంటి ఇబ్బందులు పడకుండా, భువనగిరి ఎమ్మెల్యే స్వయంగా దగ్గరుండి నాలుగురోజులుగా పనులను చేయిస్తున్నారు.కాలనీలోని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ఉదయం నుంచి సాయంత్రం వరకు పనులు జరిగే ప్రదేశం వద్ద ఉంటూ పనులను వేగవంతంగా చేస్తున్నారు.అండర్‌గ్రౌండ్‌డ్రయినేజీ వేసే సందర్భంలో నాణ్యతా లోపం ఉండకుండా స్వయంగా పనులను పర్యవేక్షిస్తూ ఇంజనీర్ అవతారమెత్తారు.ఆయన వెంట బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవీ కిరణ్‌కుమార్, నాయకులు గుండెబోయిన సురేష్‌యాదవ్, ఉమా మహేశ్వర్, కాలనీవాసులు ఉన్నారు.

మున్సిపల్ కార్మికులతో శ్మశానవాటికలో భవన నిర్మాణ పనులు

- **స్వచ్ఛ సర్వేక్షణ్ కోసం నిర్మాణమంటున్న మున్సిపల్ ఆఫీసర్లు**

నవతెలంగాణ-మోత్కూరు



మోత్కూరు మున్సిపాలిటీలో మున్సిపల్ కార్మికులతో భవన నిర్మాణ పనులు చేయిస్తుండడం వివాదాస్పదంగా మారింది.రోడ్లు ఊడ్చడం, చెత్త తొలగింపు, చెట్లకు నీళ్ల పోయడం, మురికి కాల్వలు శుభ్రం చేయడం లాంటి పనులు చేయాల్సిన మున్సిపల్ కార్మికులతో భవన నిర్మాణ పనులు చేయించడమేంటని ప్రతిపక్ష నాయకులు ప్రశ్నిస్తున్నారు.ఆదివారం ఉదయం శ్మశానవాటికలో నలుగురు మున్సిపల్ కార్మికులతో ఓ భవన నిర్మాణపనులు చేయిస్తుండడంతో కొందరు నాయకులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. మున్సిపల్‌కేంద్రంలో రూ.కోటి నిధులతో శ్మశానవాటిక నిర్మాణ పనులు జరుగుతున్నాయి.శ్మశానవాటికలో చివరన సిమెంట్ ఇటుకలతో నలుగురు కార్మికులు భవన నిర్మాణం చేస్తున్నారు.ఓ కార్మికుడు ఇసుక, సిమెంట్ కలిపి మాల్ అందిస్తున్నారు.మరో కార్మికుడు మాల్ మోసుకెళ్లుండగా ఇద్దరు కార్మికులు నిర్మాణ పని చేస్తున్నారు.మున్సిపాలిటీ వాటర్ ట్యాంకర్ కూడా అక్కడే ఉంది.తోటి కార్మికులంతా రోడ్లు ఊడ్చుతూ చెత్తతొలగింపు పనులు చేస్తుండగా ఈ కార్మికులు మాత్రం తాపీ పని చేస్తుండడం గమనార్హం.మున్సిపాలిటీలో ఏ పని చేయాలన్నా కౌన్సిల్ తీర్మానం ఉండాలని, ఏదైనా నిర్మాణం చేపడితే దానికి ఎంత ఖర్చవుతున్నది ఎస్టిమేషన్ వేసి పాలకవర్గం ఆమోదంతోనే పనులు చేయాల్సి ఉంటుందని, మున్సిపాలిటీ పని కాకుండా ఇతర ఏ ప్రైవేట్ పని అయినా కాంట్రాక్టర్ తోనో, ఇతర కార్మికులతోనో చేయించాల్సి ఉండగా మున్సిపల్ కార్మికులతో భవన నిర్మాణ పనులు ఎలా చేయిస్తారని ప్రతిపక్ష నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఆ స్థలమంతా శ్మశాన వాటికకు కేటాయించి రూ.కోటి నిధులతో పనులు జరుగుతుండగా, శ్మశాన వాటికలో స్వచ్ఛ సర్వేక్షన్ కోసం గదుల నిర్మాణ పనులు ఎలా చేస్తారని నాయకులు ప్రశ్నిస్తున్నారు. మున్సిపల్ కార్మికుల్లో ఎక్కువ శాతం ఎస్సీ సామాజిక వర్గం కార్మికులే ఉన్నారని, వారికొచ్చేదే తక్కువ జీతమని, వారితో మున్సిపాలిటీకి సంబంధం లేని ప్రైవేట్ పనులతో వెట్టి చాకిరి చేయిస్తున్నారని, కొందరిని సొంతానికి డ్రైవర్లుగా కూడా వాడుకుంటున్నారని యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు మందుల సురేష్ ఆరోపించారు. శ్మశాన వాటిక స్థలంలో మున్సిపల్ కార్మికులతో నిర్మాణ పనులు చేయిస్తుండటంతో బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు బయ్యని రాజు కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీకి వాట్సప్ ద్వారా ఫొటోలు పెట్టి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

కార్మికులు చేస్తున్నది శ్మశానవాటిక పనులు కాదు

సి.శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్, మోత్కూరు

శ్మశానవాటిక స్థలంలో కార్మికులు చేస్తున్నది శ్మశాన వాటిక నిర్మాణ పనులు కాదు. స్వచ్ఛ సర్వేక్షన్ సీఎన్డీ వేస్ట్ మెటీరియల్ కోసం ఆ నిర్మాణం చేయిస్తున్నాం.బయటి వాళ్లు నిర్మాణం కోసం రూ.20 వేల వరకు అడుగుతున్నారు.కార్మికుల్లో ఎక్కువగా వీకర్ సెక్షన్ వాళ్లు ఉన్నారు.జీతాలు కూడా టైంకు రానందున తాము తక్కువకు చేస్తామంటే రూ.10 వేలిచ్చి వారితో పనిచేయిస్తున్నాం. ఈ రోజు భవన నిర్మాణ వర్కర్లు రానందున ఆ పని కార్మికులు చేస్తామంటే వారితో చేయిస్తున్నాం.



కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

నవతెలంగాణ-ఆలేరురూరల్

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు ఆదివారం మండలంలోని కొల్లూరు గ్రామంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రంలో ఎటు చూసినా నేటికీ ఇందిరమ్మ ఇండ్లే కనిపిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారందరికీ ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలిస్తామన్నారు.సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పిన9 ఏండ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడమేనన్నారు.హామీలు నెరవేర్చకపోవడం మోసపూరితమైన మాటలని మండిపడ్డారు. రైతులకు రుణమాఫీ ఇదిగో అని అదిగో అని బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నామని చెప్పడం తప్ప నేటికీ రైతులకు రుణమాఫీ కాలేదని కొత్త రుణాలు తీసుకుందామంటే బ్యాంకుల్లో రైతులకు రుణాలు ఇవ్వడం లేదని అడుగడుగునా రైతులను దగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిలిండర్ ధర కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు 400 రూపాయలు ఉన్న సామాన్యుడు విలాసవంతమైన జీవితం గడిపేవాడు, ఇప్పుడు కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక రూ.1150 సిలిండర్ ధర ఉంటే సామాన్యుడు ఎలా బతుకుతాడని ఆవేదనతో ఉంటున్నారన్నారు.తమ పార్టీ అధికారంలోకి రాగానే సిలిండర్ ధర రూ.500 దొరుకుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ విద్యాసాగర్, ఎంపీటీసీ నరేందర్‌రెడ్డి ,గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి , నాగరాజు, దీప, శంకరయ్య, దశరథ, నర్సింహులు,కిష్టయ్య, భిక్షపతి, అనిత తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ క్రీడాప్రాంగణం ప్రారంభం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం రామాజీపేటలో గ్రామంలో ఆదివారం ప్రభుత్వం క్రీడాకారుల కోసం ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాన్ని సర్పంచ్ తిరుమల రమేష్ చేతుల మీదగా ప్రారంభించారు. క్రికెట్ క్రీడాకారుల కోసం సర్పంచ్ స్వంత నిధులతో క్రికెట్‌కిట్‌ను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదరి నరేష్, ఉపసర్పంచ్ వీరవెల్లి శేఖర్‌రెడ్డి, వార్డు సభ్యులు తొల్పునూరి సురేష్, మారపాక శంకర్, మొగిలిపాక లక్ష్మీశంకర్, కెప్టెన్ మొగిలిపాక కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ విజయోత్సవ ర్యాలీ

నవతెలంగాణ-భువనగిరి

హెచ్‌సీయూ విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ ప్యానల్ ఘన విజయం సాధించిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ గెలిపొందిన సందర్భంగా జిల్లాకేంద్రంలోని ప్రిన్స్ చౌరస్తాలో బాణాసంచా పేల్చి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ కూటమి కూటమి ఏబీవీపీ కూటమిపై ఘన విజయం సాధించిందన్నారు.ఈ విజయంతో విశ్వవిద్యాలయాలలో మత రాజకీయాలకు స్థానం లేదని విద్యార్థులు నిరూపించారన్నారు.నూతన విద్యావిధానం పేరుతో విద్యాకేంద్రీకరణ, కార్పొరేటీకరణ, యూనివర్శిటీల స్వయం ప్రతిపత్తి, ఫెలోషిప్ నిలుపుదల, జాతీయ స్థాయిలో ఎంట్రన్స్ పరీక్షలకు సీయూఈటీ లాంటి విధానాలు గురించి విద్యార్థి సంఘం ఎన్నికల్లో ప్రధానంగా విద్యార్థులో ఎస్ఎఫ్ఐ కూటమి చర్చించిందన్నారు.గత ఎన్నికల్లో ఇదే కూటమితో ఎస్ఎఫ్ఐ ముఖ్య భూమిక పోషించి విజయం సాధించిన ఎస్ఎఫ్ఐ, వరుసగా రెండవ సారి విజయం సాధించిందన్నారు. సంఘం అని అన్నారు. విద్యారంగ సమస్యలపై దేశ వ్యాప్తంగా రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యావ్యతిరేక విధానాలపై ఈ విజయ స్ఫూర్తితో బలమైన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఈర్ల రాహుల్, చింతల శివ, జిల్లా సహాయ కార్యదర్శి సందెల రాజేష్, పట్టణ నాయకులు ఈర్ల కార్తీక్,శివ నగరం శివ, రహన్లు పాల్గొన్నారు.

వలిగొండ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్ యూనియన్ ఎన్నికలు జరుగగా ఈ ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ కూటమి ఘన విజయం సాధించిందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు తెలిపారు .మండలకేంద్రంలోని ఎస్ఎఫ్ఐ నాయకులు స్వీట్స్ పంచుతూ నినాదాలు చేస్తూ విజయోత్సవ సంబురాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్ఎఫ్ఐ మండల సహాయకార్యదర్శి పోలేపాక విష్ణు,బుగ్గ ఉదయ్ కిరణ్,నాయకులు మనోజ్,ఉపేందర్,రాకేష్,రంజిత్,శివ,వేముల విష్ణు,శ్రీకాంత్, మణికంఠ,రోహన్,తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని గుడిబండ శివారులో ఓ మామిడి తోటలో పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 2000-2001 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆత్మీయంగా పలకరించుకున్నారు. రిటైర్డ్ హెడ్ మాస్టర్ ఆర్.సీతారామయ్య మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత స్థానంలో గౌరవాన్ని పొందినప్పుడు పూర్తి గుర్తింపు లభిస్తుందని, విద్యార్థుల ఉన్నతిని తెలుపుతుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. పూర్వ విద్యార్థులు చూపిన ప్రేమకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ఇటీవల ఎన్నికైన రావేళ్ళ సీతారామయ్యను విద్యార్థులు సన్మానించారు. ఆనాటి గురువులను శాలువాలు, పూల మాలలతో సత్కరించి



షీల్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పల్లేటి నాగార్జున, కలకొండ వెంకట్, కాంపాటి సుధాకర్, పేరం రవి, షాబుద్దిన్, మక్బుల్, నాగముత్యాలు, ఎల్లయ్య, సతీష్, సుందర్, సుమన్, గురువయ్య, రాంబాబు, సైదులు, నాగరాజు, గోపి, శ్రీను పాల్గొన్నారు.

'ఆయుష్మాన్ భారత్'ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్‌భారత్ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని పట్టణానికి చెందిన పద్మావతి మీ సేవ నిర్వాహకుడు కొదుమూరి ప్రవీణ్ ఆదివారం ఓ ప్రకటనలు తెలిపారు. ఈ పథకం కోసం లబ్దిదారుల వివరాలను ఈ కేవైసీ ద్వారా వెబ్‌సైట్‌లో పొందుపరిచే కార్యక్రమాన్ని పద్మావతి మీసేవ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గ్రామాలలో ఉచితంగా చేపట్టినట్లు పేర్కొన్నారు. మండలంలోని తొగర్రాయి, కూచిపూడి, పట్టణ పరిధిలోని శ్రీరంగాపురంలలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. ఈ కేవైసీ చేయించుకునేందుకు లబ్దిదారులు తాము ఏర్పాటు చేసిన క్యాంపుల వద్దకు తమ ఆధార్‌కార్డు, రేషన్ కార్డు ఇతర వివరాలు తీసుకువస్తే తమ సిబ్బంది ఉచితంగా నమోదు చేస్తారని తెలిపారు.



రైతులకు రూ.లక్ష రుణమాఫీ అమలు చేయాలి

నవతెలంగాణ-చివ్వెంల

రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు.ప్రజాగోస - బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా మండలపరిధిలోని మున్యానాయక్‌తండాలో కార్నర్ మీటింగ్‌లు నిర్వహించారు.అనంతరం వివిధ పార్టీలకు చెందిన 50 మంది బీజేపీలో చేరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పేర్వాల లక్ష్మణ్‌రావు, అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, కిసాన్‌మోర్చా అధ్యక్షులు ధరావత్ శ్రీనివాస్‌నాయక్, జిల్లా నాయకులు తుక్కాని మన్మథరెడ్డి,కొణతం అప్పిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు జంపాలవెంకటేశ్వర్లు, బిట్టు నాగరాజు, జిల్లా నాయకులు రమావత్ మంగ్తానాయక్, మర్రి వెంకన్న, రవి, అశోక్, పఠాన్‌పాషా,ఎస్‌కె.జానిపాషా, బానోతుమస్తాన్, బానోతు రమేశ్, వెంకన్ననాయక్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ముసుగు ప్రలోభ రాజకీయాల గుట్టురట్టు చేస్తా

నవతెలంగాణ-సూర్యాపేట

నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి ముసుగు, ప్రలోభ రాజకీయాల గుట్టు రట్టు చేస్తానని తెలంగాణ జనసమితి నియోజక వర్గ అభ్యర్థి ధర్మార్జున్ అన్నారు.ఆదివారం స్థానిక తెలంగాణ జనసమితి కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం కార్యకర్తల్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రలోభాలకు గురిచేసి అధికారం స్థిరత్వం చేసుకోవాలనే వారి ఆశలకు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెబుతారని హెచ్చరించారు.మంత్రి జగదీశ్‌రెడ్డి కమీషన్లే లక్ష్యంగా చేసిన నిర్మాణాలను భూతద్దంలో చూపిస్తూ ప్రచార ఆర్భాటం చేస్తున్నారని విమర్శించారు.ఆయన చెబుతున్న ఏ నిర్మాణాన్ని కదిలించినా అవినీతి పుట్టలు బయటపడుతున్నాయని ఆరోపించారు.కలెక్టరేట్ స్వంత భవన నిర్మాణంలో జాప్యం , అద్దె భవనంలో కొనసాగింపు ఒక పెద్ద కుంభకోణమని ఆరోపించారు.దురాజ్‌పల్లి జాతర చుట్టూ అవినీతి, అక్రమాలు జరిగాయని పేర్కొన్నారు.ఈ అవినీతి పాపాల పుట్టను సూర్యాపేట నుండి తొలగించేందుకు తెలంగాణ ఉద్యమ శక్తులను ,ప్రజాస్వామిక శక్తులను ఏకం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. జిల్లా అధ్యక్షుడు మాంద్ర మల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గట్ల రమా శంకర్,యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నారబోయిన కిరణ్, జిల్లా ఉపాధ్యక్షుడు కంబాలపల్లి శ్రీనివాస్, లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ కుంచం చంద్రకాంత్, కో కన్వీనర్ వీరెస్, మైనార్టీ సెల్ జిల్లా కన్వీనర్ రఫీ, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ బచ్చలకూరి గోపి, విద్యార్థి జన సమితి అధ్యక్షుడు వినయ్‌గౌడ్, తెలంగాణ యువజన సమితి జిల్లా అధ్యక్షుడు భిక్షంనాయక్,మహిళా జనసమితి జిల్లా కన్వీనర్ లక్ష్మీ, యువజన సమితి రాష్ట్ర నాయకులు బుద్ధి శంకర్ గౌడ్, జన సమితి సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు బంధన్ నాయక్ ఆత్మకూర్ మండల పార్టీ అధ్యక్షుడు కొల్లు కృష్ణారెడ్డి, కోఆర్డినేటర్ చాట్ సీను జీవన మండల అధ్యక్షులు సుమన్‌నాయక్, కోఆర్డినేటర్ మల్సూర్,పెనుమాడు మండల కోఆర్డినేటర్ నెమ్మాది చిన్నభిక్షం, సూర్యాపేట మండల కోఆర్డినేటర్ వలికి రాజు తదితరులు పాల్గొన్నారు.





కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని రఘునాధపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతూ చేస్తున్నారు నిరాహార దీక్ష ఆదివారం నాటికి 201 రోజుకు చేరింది.సత్యనారాయణరెడ్డి, కలకుట్లకొమురయ్య, చల్లురిచిన్న పోచయ్య బండరిరాజు కటకంనగేష్ గుర్రంసిద్దిరాములు, లెల్లెపటిపాపిరెడ్డి లెల్లపాటినర్సిరెడ్డి,ఎలగందుల శ్రీనివాస్, సామలభాస్కర్, బందెలయదగిరి, వడ్లకొండమధు, ఎస్‌కె.హుస్సేన్, పాముసత్తయ్య, ఆడెపుశ్రీశైలం మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్,ఎంపీటీసీ రేణుక పెంటయ్యగౌడ్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్,రామిండ్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్, కేటీఆర్‌ను విమర్శించే నైతిక హక్కు బండికి లేదు

నవతెలంగాణ-రాజపేట

అభివృద్ధి ప్రదాతలు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లను విమర్శించే నైతిక హక్కు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కు లేదని రజక సంఘం రాష్ట్ర నాయకుడు సట్టు తిరుమలేష్ అన్నారు.ఆదివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.బీజేపీ నాయకులు దేవుళ్ళ పేర్లు చెప్పుకుంటూ దుర్మార్గపు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. దేశంలోనే సీఎం కేసీఆర్ నెంబర్ వన్ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దిన యాదాద్రి పుణ్యక్షేత్రంపై బండి సంజయ్ మాట్లాడిన మాటలు ఆయన అవివేకానికే నిదర్శనమన్నారు.మతతత్వ పార్టీ అయిన బీజేపీ నాయకులు చెప్పే మాటలు తెలంగాణ ప్రజలు నమ్మే ప్రసక్తే లేదన్నారు. ఎన్ని భరోసా యాత్రలు చేపట్టిన తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బెడిదె వీరేశం, మండల యువజన నాయకుడు ఎర్రగోకుల రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ శంకర్‌రెడ్డి అకాలమృతి బాధాకరం

నవతెలంగాణ-మోతె

గుండెపోటుతో ఎంపీడీఓ శంకరెడ్డి అకాలమృతి చెందడం బాధాకరమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు ఆదివారం ఒక ప్రకటన పేర్కొన్నారు.రెండు రోజుల్లో రిటైర్మెంట్ కావాల్సిన ఆయన మృతి చెందడం దురదృష్టకరమన్నారు. మండలంలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ ముండలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లారని గుర్తు చేశారు.పార్టీ తరపున ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తున్నామన్నారు.

వీధికుక్కలు, కోతుల బెడదను అరికట్టాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పురపాలక సంఘంలో వీధి కుక్కలు, కోతుల బెడదలను అరికట్టాలని స్థానిక నాయకులు బందుల సుభాష్, పత్తిరాములు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.మున్సిపల్ కేంద్రంలో వీధి కుక్కలు కోతుల బెడదను అరికట్టాలని కోరుతూ గత సంవత్సరం నుండి అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోలేదని ఆరోపించారు. ఇటీవల కుక్కల, కోతుల బెడద అధికమైందని స్వైర విహారం చేస్తున్నాయని తెలిపారు.బజారుకు వెళ్లి సంచులలో సరుకులు తెస్తుంటే కోతులు వెంటబడి గుంజుకునే పరిస్థితి నెలకొందన్నారు.కోతులు కుక్కలు విచక్షణారహితంగా గాయపరిచిన సందర్భాలు ఉన్నాయన్నారు.కోతులు ఇండ్లలోకి చొరబడి పప్పు దినుసులు, కూరగాయలు ఇతర సరుకులు ప్రజల ఆదమరిస్తే ఎత్తుకెళ్తున్నాయన్నారు.వెంటనే పురపాలక సంఘం అధికారులు కోతులను కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడాలని కోరారు.



రాయపూర్‌కు కుంభం, తంగెళ్లపల్లి

నవతెలంగాణ-భువనగిరి

రాయపూర్‌లో జరుగుతున్న కాంగ్రెస్ ప్లీనరీ మీటింగ్ కు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, టీపీసీసీ డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్ ఆదివారం హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పునర్ వైభవం, రానున్న ఎన్నికల్లో వ్యూహాలపై చర్చలు జరుగుతాయన్నారు.



టెంట్ హౌస్ యూనియన్ మండలఅధ్యక్షులుగా నవీన్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

టెంట్ హౌస్ యూనియన్ నూతన మండలఅధ్యక్షులుగా కోనూరు గ్రామానికి చెందిన పాశం నవీన్ ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా హనుమాపురం గ్రామానికి చెందిన పరమేష్, ప్రధానకార్యదర్శిగా అనంతారం గ్రామానికి చెందిన వేణులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నవీన్ మాట్లాడుతూ టెంట్‌హౌస్ అభ్యున్నతికి పాటుపడతానని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో 35 గ్రామాల టెంట్‌హౌస్ యజమానులు పాల్గొన్నారు.

నవతెలంగాణ



సనారి కులస్తులకు అండగా ఉంటా

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ

సనారి కులస్తులకు అండగా ఉంటానని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆరో వార్డులో ట్రైబల్ జువెల్లర్ వర్కర్స్ హెల్పర్స్, తుల్జా భవాని దేవాలయ నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అర్హులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, వైస్ చైర్మెన్ రహత్ అలీ, మునుకుంట్ల వెంకటరెడ్డి, వర్య దేవేందర్‌నాయక్, పీ. సైదులు, ఎం.జయప్రకాష్ నారాయణ, మహమ్మద్ రైస్, బొడ్డుపల్లి కృష్ణ, గార్లపాటి దామోదర్, నేనావత్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

అవుట్ డోర్ స్టేడియం పనులు పూర్తి చేయాలి

అవుట్ డోర్ స్టేడియం పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ సూచించారు. ఆదివారం దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అండర్ 17 టచ్ రగ్బీ టోర్నమెంట్‌ను అవుట్ డోర్ స్టేడియంలో ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. క్రీడా మైదానానికి లేవలింగు చాలా అవసరమని తన నిధుల నుండి స్టేడియం అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. ఉమ్మడి జిల్లా నుంచి వచ్చిన జట్ల క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్వీటి, కార్యదర్శి తాళ్ల శ్రీధర్‌గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, మారుపాకుల సురేష్‌గౌడ్, హనుమంతు వెంకటేష్‌గౌడ్, వెంకటేశ్వర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పృథ్వీరాజు, రమేష్, పీఈటీలు రజిత, రాణి, సరదా, విమల, భవాని, అంజలి, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ చెక్కు అందజేత



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండల కేంద్రంలోని పాలసీతలీకరణ కేంద్రంలో ఉరుమడ్ల గ్రామానికి చెందిన గంగాపురం అండాలు కుటుంబ సభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 2 లక్షల రూపాయలు తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తా యువసేన జిల్లా అధ్యక్షులు వనమ వెంకటేశ్వర్లు, గుత్తా వెంకరెడ్డి, మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు, ఉరుమడ్ల మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, మర్రిరమేష్ గంగాపురం వెంకన్న, గుత్తా వెంకటరామిరెడ్డి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి : మండల పరిధిలోని నెమ్మని గ్రామానికి చెందిన ఒర్సు భిక్షమయ్య అనారోగ్యం కారణంగా అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం ద్వారా మంజూరైన రూ.1,00,000 ఎల్ఓసీ పత్రాలను ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదివారం కుటుంబ సభ్యులకు నార్కట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో చెరువుగట్టు ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి, బుర్రి ఎల్లేష్, బొబ్బలి, దేవేందర్ పాల్గొన్నారు.



హైమాక్స్ లైట్ ప్రారంభం

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్

చందంపేట మండల కేంద్రంలో ఎమ్మెల్యే నిధుల నుంచి ఏర్పాటు చేసిన హైమాక్స్ లైట్‌ని దేవరకొండ శాసన సభ్యులురమావత్ రవీంద్రకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఎల్ఈడీ కాంతులు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు దొండేటి మల్లా రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, స్థానిక సర్పంచ్ గోసుల కవితఅనంతగిరి, కేతవత్ శంకర్‌నాయక్, రమావత్ మోహన్ కృష్ణ, బొల్లు రామకృష్ణ, గోసుల శివ, బొడ్డుపల్లి కృష్ణ, శ్రీశైలం, సోను, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

'బాల్య వివాహాలను అరికట్టాలి'

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్



బాల్య వివాహాలను అరికట్టాలని అరికట్టాలని రాష్ట్ర నాయ సేవాధికార సంస్థ చైర్మెన్ జస్టిస్ పీ. నవీన్‌రావు, నల్లగొండ పోర్టు ఫోలియో జడ్జి జస్టిస్ లక్ష్మణ్ అన్నారు. ఆదివారం నేరేడు గొమ్ము మండలంలోని పెద్దమునిగల్ గ్రామంలో న్యాయ సేవా సదస్సు తెలంగాణ రాష్ట్ర హైకోర్టుల న్యాయమూర్తుల కార్యక్రమాన్నికి ముఖ్యఅతిథులుగా వారు హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో మారుమూల ప్రాంతం చందంపేట మండలంలో బాల్య వివాహాలు, భ్రూణ, హత్యలు జరగకుండా చూడాలన్నారు. నల్లగొండ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో పోడు భూముల సమస్య చాలా తీవ్రంగా ఉందని, సేద్యం చేస్తున్న ప్రతి ఒక్కరికి పట్టాలు విచ్చే కార్యక్రమాన్ని జరుగుతుందన్నారు. చెట్లను నరికే కార్యక్రమాన్ని ప్రజలు ఎవరు చేయవద్దని తెలిపారు. నల్లగొండ ఎస్పీ కే.అపూర్వరావు మాట్లాడుతూ ఆడపిల్లలకు బాల్య వివాహాలు చేయకూడదన్నారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే పెళ్లి చేయాలని తెలిపారు. పిల్లలకు తల్లితండ్రులు ప్రోత్సవం చాలా ముఖ్యమైనదని ఆమె తెలిపారు తల్లితండ్రులే బాల్య వివాహం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె సూచించారు బాల్య వివాహాలు చేసే వారికి హెల్ప్ లైన్ ద్వారా సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ దేవరకొండ అధ్యక్షులు రామశంకర్ ఉపాధ్యక్షులు ఉమా శంకర్, సురేష్‌కుమార్, గాజుల ఆంజనేయులు, జగదీష్, ఉప్పల రమేష్, షోకాజ్, అలీ, సిహెచ్. అశోక్, శ్రీకాంత్, శంకర్, గణేష్ , ఎర్ర కృష్ణ, కిషన్, రాజశేఖర్, ఆంజనేయులు, జెడ్పీటీసీ కేతావత్ బాలునాయక్, ఎంపీపీలు బానవత్ పద్మ హనుమనాయక్, పార్వతి చందునాయక్, గ్రామ సర్పంచ్ అంజయ్య, ఎంపీటీసీ కోతి యుగంధర్‌రెడ్డి, బిక్కునాయక్, పాపానాయక్, వివిధ శాఖల అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక మగ్దూం షావలి దర్గా

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్



మత సామరస్యానికి ప్రతీక మగ్దూం షా వలి దర్గా అని దేవరకొండ శాసన సభ్యులు, నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం చందంపేట మండల కేంద్రంలో " మగ్దూం షావలి దర్గా ఉర్సు సందర్భంగా "గంధం" సమర్పించి ప్రత్యేక "ప్రార్థనలు" నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దర్గా ఎంతో ప్రాముఖ్యత కలిగియుందని, కోరిన కోరికలు తీర్చే దర్గా అని ఆయన అన్నారు. దర్గా అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు దొండేటి మల్లారెడ్డి, రైతు బంధు అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, స్థానిక సర్పంచ్ గోసుల కవితఅనంతగిరి, కేతవత్ శంకర్‌నాయక్, రమావత్ మోహన్ కృష్ణ, బొల్లు రామకృష్ణ, గోసుల శివ, బొడ్డుపల్లి కృష్ణ, శ్రీశైలం, సోను, కరిముల్లా, తదితరులు పాల్గొన్నారు.

యువత స్వశక్తితో ఎదగాలి



నవతెలంగాణ-చింతపల్లి

యువత స్వశక్తితో ఎదిగినప్పుడే నిరుద్యోగ వ్యవస్థను రూపుమాపచ్చని మాజీ సర్పంచ్ నాది రమేష్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు చాంద్ పాషా, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ ఉప్పు శేఖర్ అన్నారు. ఆదివారం చింతపల్లి మండలంలోని కురుమేడు గేటులో టెంట్ హౌస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రశాంతపురి తండ సర్పంచ్ కేతావత్ బంగారి జగన్, శ్రీనునాయక్, కిషన్‌నాయక్, బుర్రి యాదయ్యగౌడ్, గౌస్ పాషా, కేతవత అచ్చునాయక్, ఇస్లావత్ శ్రీను, ఇస్లావత్ నరసింహ టెంట్ హౌస్ ప్రొప్రైటర్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-కట్టంగూరు



అనారోగ్యంతో చిన్నవయసులోనే మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి తోటి స్నేహితులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండల కేంద్రానికి చెందిన చేగోని శంకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శంకర్‌తో పదవతరగతి చదివిన స్నేహితులు టీమ్‌గా ఏర్పడి 80,000 రూపాయలను సేకరించి ఫిక్స్ డిపాజిట్ పత్రాన్ని ఉపాధ్యాయుడు కొంక ప్రవీణ్‌తో కుటుంబానికి అందించారు. వాటితోపాటు ఒక నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో శంకర్ స్నేహితులు కటకం వెంకటేష్, పోగుల మురళి, యాదగిరి, శ్రీను, శ్రీకాంత్, బాలనర్సింహ్మ, విజయ్, అశోక్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కరాటే విజేతలకు బహుమతులు ప్రదానం



నవతెలంగాణ-నకిరేకల్

కరాటే అసోసియేషన్ ఆఫ్ నకిరేకల్ అంతటి సోములుగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన షోటోకాన్ 8 వ తెలంగాణ స్టేట్ కరాటే టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు మాజీ ఎమ్మెల్యే దైద సుందరయ్య ఫౌండేషన్ చైర్మెన్ దైద రవీందర్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గాజుల సుకన్య, నాయకులు ఎండీ.యూసుఫ్, చెనగోని రాజశేఖర్‌గౌడ్, ప్రమోద్‌కుమార్, మహేష్, పందిరి సతీష్ పాల్గొన్నారు.